# ఈవిఎం హటావో దేశ్ కో బచావో



సూర్య దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 24 ఫిబ్రవరి 2024 : పేజీలు 12

## పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

**- ఎంపీ మిథున్ రెడ్డి**

**పీలేరు మేజర్ న్యూస్:** పార్టీ కు కార్యకర్తలే పట్టుకొమ్మలని వైసీపీ విజయం తరువాత కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని ఐదు సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేశారని ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక కోటపల్లి పీలేరు పంచాయతీ పరిధిలోని బూత్ వైజ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ప్రతి కార్యకర్త ఓటరును గుర్తించాలని ఎవరి ఓట్లు ఏ బూతుల్లో ఉన్నాయో వారికి తెలియజేయాలని వారితో కార్యకర్తలు కుటుంబ సభ్యులు లాగా మెలగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలని వివరించాలని మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తారని జగనన్న ఎన్నికల మేనిఫెస్టో త్వరలో ప్రకటిస్తారని మిథున్ రెడ్డి తెలిపారు. పోలింగ్ సమయం లో ఏజెంట్ల పాత్ర కీలకమైనదని పోలింగ్ బూతు పరిధిలో ఉన్న వారినే ఏజెంట్లుగా పెట్టాలని ప్రతిపక్షాలు దొంగ ఓట్లు వేయటానికి ప్రయత్నిస్తారని అలాంటి వారిని ప్రతిఘటించాలని ఓటర్లు వారి ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటారని అలాంటి వారిని గుర్తించి ఎన్నికలకు ఒక దినం ముందు రప్పించుకోవాలని మీ అందరి సమిష్టి కృషి పట్టుదలతో మళ్ళీ విజయం సాధిస్తామని మిథున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యుడు జీవీ శ్రీనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్వి చలపతి, ఎంపీటీసీ స్టాంపులు నరసింహారెడ్డి, ఎంపీటీసీ విజయ శేఖర్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎండి షఫీ, తదితరులు పాల్గొన్నారు.



# ముక్కా వారితో మార్పు పక్కా,,

**చాపకింద నీరులా రాజకీయాలు,,,**

**అభాగ్యులకు చేయూత గా సేవా కార్యక్రమాలు,,,**

**టిడిపికి అదనపు బలంగా ముక్కా కుటుంబం,,,**

**రైల్వేకోడూరు టీడీపీ గెలుపు కు బాటలు,,,**

**మద్దతు ప్రకటిస్తున్న మెజారిటీ నాయకులు,,,**

**ఈ సారి మార్పు పక్కా అంటున్న తెలుగు తమ్ముళ్లు,,**





**ఉమ్మడిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు నియోజకవర్గం పేరు చెపితే ఒకప్పుడు టీడీపీ కంచుకోట, నేడు వరుస ఓటములతో ఉనికి కోసం పోరాడే టీడీపీ పార్టీ గుర్తు వస్తుంది. అంటే రైల్వేకోడూరు లో వైసీపీ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఇప్పటికే వరుసగా నాలుగు సార్లు గెలిచి ఐదవసారి పోటీ చేసేందుకు ప్రస్తుత

ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎవరు ఆపదలో ఉన్న తక్కున గుర్తొచ్చే పేరు. ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు ముక్కారూపానంద రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఫౌండేషన్ సేవలు రైల్వే కోడూరులో జోరుగా కొనసాగుతున్నాయి. గతంలో వైఎస్ఆర్సిపి పార్టీకి సేవలందించిన ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల టిడిపిలో చేరడంతో ఒక్కసారిగా రైల్వే కోడూరులో టిడిపి బలం పుంజుకుంది. రాజకీయ నాయకుడిగా కంటే వ్యాపారవేత్తగా, సామాజిక సేవలు చేసే వ్యక్తిగా రూపానందరెడ్డి తో పాటు ఆయన కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి , ఇతర కుటుంబ సభ్యులు నియోజకవర్గం లోని అన్ని మండలాలలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన టిడిపిలో చేరడంతో ఆయన ద్వారా సహాయం అందుకున్న చాలా మంది ఈసారి టిడిపికి మద్దతు పలికేందుకు సిద్ధమవడంతో ముక్కా వారితో ఈసారి రైల్వేకోడూరు నియోజకవర్గంలో మార్పు పక్కా అంటూ జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మిగతా 2లో

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఎంపి అవినాష్‌రెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:** రెండు కాళ్లు పనిచేయక తీవ్రవైకల్యంతో బాధపడుతున్న నిరుపేద దివ్యాంగుల దయనీయ పరిస్థితిని చూసి చలించి పోయిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తాను గ్రామాల పర్యటనలో, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు తమ దీన పరిస్థితిని ఎంపీకి చెప్పుకున్న దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు సొంత నిధులతో నేడు 18మంది వికలాంగులకు 18 లక్షలకు పైగా విలువచేసే త్రిచక్ర బైకులువితరణగా అందించారు.స్థానిక బాకరాపురంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్సిపి అగ్రనేత వైయస్ భాస్కర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన 18 త్రీవీలర్ స్కూటీలను దివ్యాంగులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటివరకు కడప ఎంపీ తన సొంతనిధులతో జిల్లా వ్యాప్తంగా 73 త్రీవీలర్ బైకులు వికలాంగులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు



మిగతా 2లో

## నిరుద్యోగ యువతను మోసిగించిన సిఎం జగన్

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను సిఎం జగన్ నమ్మించి మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో యువత వైకాపాను ఓడిస్తుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేకహోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని వైకాపా గత ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. జాబ్ క్యాలండర్ విడుదల చేయలేదు కానీ సాక్షి క్యాలెండరు విడుదల చేశారన్నారు. అలాగే మెగా డిఎస్సీ నిర్వహిస్తామని

మిగతా 2లో

## ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు

**-ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డీ**

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**రాజంపేట మండల మరియు పట్టణ వాంటీర్లుకు సేవామిత్ర-సేవా రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ మరియు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకే పాటి అమర్ నాథ్ రెడ్డి మరియు శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన సాగుతోందని జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం జరిగిన రాజంపేట మండల మరియు పట్టణ పరిధిలోని నాల్గవ ఏడాది వాలంటీర్లకు వందనం- గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర-సేవా

మిగతా 2లో



# నారాయణాద్రి పాలిటెక్నిక్ కాలేజీలో కీచక అధ్యాపకుడుకి దేహశుద్ధి చేసిన విద్యార్థులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట లోని భావికాడ పల్లె రోడ్డులోగల నారాయణాద్రి పాలిటెక్నిక్ కాలేజీలో అధ్యాపకుడుగా పనిచేస్తున్న జయప్రకాష్ నారాయణ అదేకాలేజీలో చదువుకుంటున అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం అంతేకాకుండా పేదవిద్యార్థిలను దత్తతతీసుకుని చదివిస్తానని అమ్మాయిలను నమ్మించే ప్రయత్నం చేసివారిని వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించున్నాడని ఆరోపణ వచ్చాయి శుక్రవారంఒక అమ్మాయితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో స్టూడెంట్స్ అందరూ ఒకటిఅయి అధ్యాపకుడికి దేహశుద్ధి చేయడం జరిగింది. గత కొద్దిరోజులుగాఈ అధ్యాపకుడు తమనిమానసికంగా ఇబ్బంది పెడుతున్నాడనీవిద్యార్థులు..ఆరోపిస్తున్నారు అంతే కాకుండా విద్యార్థులతో అమ్మాయిలని మనం వాడుకోవాలని వారిని వాడకం ఒక ఆర్ట్ అని విద్యార్థులతో మాట్లాడిన అధ్యాపకుడు వాయిస్ రికార్డులు కూడా ఉన్నాయని విద్యార్థులు తెలిపారు.దీనితోఅగ్రహించిన్న విద్యార్థులు కిచక అధ్యాపకుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించి..తమకు న్యాయం చేయాలని రోడ్డు పై నిరసనకు దిగిన కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు... విద్యా బుద్దులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఇలా తయారు అయితే తమ పిల్లలు భవిష్యత్తు ఏమిటీ అన్ని విద్యార్థులతల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ లాంటి వారి మీద వెంటనే చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండాచూడాల్సిన బాధ్యత దీనికి సంబందించిన అధికారులకు ఉంది కావున వెంటనే చర్యలు తీసుకోవాలి అన్నారు.

# ముస్లిం మైనార్టీల శ్రేయస్సుకు సీఎం జగన్ పెద్దపీట

**- జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా కితాబు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 22వ వార్డు పరిధి,ప్యారానగర్ లో గల హజరత్ సల్మాన్ ఫార్శి మస్జిదును జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా సందర్శించారు.శుక్రవారం మస్జిద్ కు వెళ్లిన అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లాను సర్కాజి కె.ఇక్బాల్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు.కమిటీ సభ్యులతో కలిసి వక్ఫ్ బోర్డు చైర్మన్ నమాజులో పాల్గొన్నారు.అనంతరం కమిటీ సభ్యులతో కలిసి వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సమావేశమయ్యారు.మస్జిదులో సమస్యలపైన సభ్యులతో సమీక్షించారు.అలాగే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనుల పైన ఆరా తీయడం జరిగింది.అదేవిధంగా త్వరలో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో మస్జిద్ కు నిత్యం నమాజ్ చదువు కోవడానికి వచ్చి వెళ్ళే వారికి ఇబ్బంది లేకుండా ఉండటానికి చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పురోగతి మరియు నాణ్యతను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు అందిస్తున్న సేవలను సంక్షేమ పథకాలను వివరించారు.మసీదు ముందు భాగంలో గతంలో ఆగిపోయిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చొరవతో మున్సిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,వార్డు కౌన్సిలర్ ముబీనాల సహకారంతో పునఃప్రారంభం కావడం జరిగిందని గుర్తు చేశారు.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మరియు వైకాపా ఇన్చార్జి నిస్సార్ అహమ్మద్ ల సహకారంతో మసీదుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.అనంతరం సర్కాజితో కలిసి కమిటీ సభ్యులు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రఫీ,ఖాజా,ఫయాజ్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా 14 వార్డు సచివాలయం నందు వార్డు కౌన్సిలర్ షేక్ షబానాతో కలసి అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా వార్డు ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లును దుశ్శాలువ,ప్రసంసా పత్రాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధాని అడిగితే చెప్పలేకపోయే దౌర్భాగ్యస్థితిలో ఉన్నాం

**-నంద్యాల వరదరాజుల రెడ్డి**

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** బాబుషురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 71వరోజు కొత్తపల్లె పంచాయితీలో ప్రకాష్ నగర్ నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి ,బచ్చల వీరప్రతాప్ స్థానిక నాయకులు సయ్యద్ ఖాసీం, వివేకానందకాలనీ గంగాధర్, శివ, షరీఫ్, పక్కీరయ్య, నాయని మురళీకృష్ణ, వంశీకృష్ణ,అరవశివ, ప్రహల్లాద,ప్రవీణ్, చంద్ర, తుపాకులా రామ సుబ్బయ్య, ఓబులేసు, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, కాకుమాని ఆనంద్, యర్రన్న, తలారిపుల్లయ్య, పాములేటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

**(మొదటి పేజీ తరువాయి)** దాదాపు 80 లక్షల రూపాయల వరకు ఖర్చు చేశారు. ఈసందర్భంగా వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు అవినాష్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అవయవాలు లేని దివ్యాంగుల దయనీయ పరిస్థితి చూసి, ఎంత ఖర్చయినా సరే వారికి మూడుచక్రాల బైకులను అందజేసి, వారు మంచానికే పరిమితం కాకుండా, ప్రపంచాన్ని చూసేందుకు, తమ దైనందిన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు, చేయూతనందించడం తన జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశమని, భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు, ప్రభుత్వ పరంగానే, స్వంతంగా కూడా మరిన్ని సేవాకార్యక్రమాలను చేపడతానని పేర్కొన్నారులిఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్, డేనియల్, దాసరి చంద్రమౌళి, కోలా ప్రసాద్, బలిజపల్లె గంగిరెడ్డి, మంజుల,వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతను మోసిగించిన సిఎం జగన్

**(మొదటి పేజీ తరువాయి)** చెప్పి, 6100 పోస్టులతో దగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. పారిశ్రామిక వ్యతిరేక విధానాల వల్ల ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు, ఉపాధి లభించలేదన్నారు. వివిధ కార్పొరేషన్లకు నిధులు లేక స్వయంఉపాధి పథకాలు నిలిచిపోయాయని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ శాంతియుతంగా ఛలో సెక్రటేరియట్ కీ పిలుపునిచ్చిందన్నారు. ఏపి కాంగ్రెస్ చీఫ్ షర్మిల, నేతలను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేయడం అప్రజాస్వామికం, నిరంకుశత్వమన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటే వైకాపా ప్రభుత్వం ఎంత భయపడుతుందో దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ నిర్వహిస్తోందని, ఖాళీగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ తోనే యువత భవిత ఉంటుందని తులసిరెడ్డి భరోసా ఇచ్చారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు

**(మొదటి పేజీ తరువాయి)** రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవంలో శాసన సభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి తో కలసి అకేపాటి అమర్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా నాల్గవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు.జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.వివక్ష , అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డ్ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంభాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు.57 నెలల్లో విప్లవాత్మక మార్పులు...ల57 నెలల జగనన్న పాలనలో కనీవినీ ఎరుగని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. జగనన్న ప్రతి అక్కచెల్లెమ్మ హృదయాన్ని తట్టారని,ప్రతి రైతన్న మనసులో నిలిచారన్నారు.ప్రతి అవ్వాతాత చిక్కటి చిరునవ్వు ల్లో నిలిచారన్నారు.చదువుకుంటున్న ప్రతి పిల్లాడి మనసులో నిలిచారన్నారు.ఈ పథకాలను అందుకున్న ప్రతి ఒక్క కుటుంబం జగనన్న కు ఒక స్టార్ క్యాంపెయినర్గా వారందరూ ఇంటిలోనుంచి బయటకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైయస్సార్సీపీకి ప్రజలు 2019లో ఒక్కసారి అధికార మిస్తేనే, మొదటిసారి ఛాన్స్ ఇస్తేనే, రైతులకు అదనంగా ఇంతకముందు రైతన్నలు ఎప్పుడూ చూడని విధంగా, రైతు భరోసాను జగన్ అందించారన్నారు.గ్రామాలలో రైతులను చేయిపట్టుకుని నడిపించే రైతుభరోసా కేంద్రాలను గ్రామస్థాయిలోకి తీసుకువచ్చి ఇచ్చారని, పగటిపూటే రైతన్నలకు తొమ్మిది గంటలపాటు ఉచిత విద్యుత్ ను అందించారన్నారు. మొట్టమొదటిసారిగా ఏ సీజన్లో నష్టం జరిగితే ఈ సీజన్ ముగిసేలోగానే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం మొదలుపెట్టింది కూడా జగనన్నే నన్నారు.రైతన్నకు మొట్టమొదటిసారిగా ఎప్పుడూ జరగనివిధంగా ఉచితంగా పంటల బీమా ఇస్తున్నది కూడా ఈప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మరియు రాజంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడ్పిటిసి, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీటీసీలు సర్పంచులు,డీ సి యం యస్ ఛైర్మెన్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళా నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు అందరు పాల్గొన్నారు రాజంపేట పట్టణ మరియు మండల ప్రభుత్వ అధికారులు తదితరులు ఉన్నారు.

# ముక్కా వారితో మార్పు పక్కా,,,

**(మొదటి పేజీ తరువాయి)** ఎమ్మెల్యే శ్రీనివాసులు సిద్ధమవుతుండగా, గడచిన నాలుగు ఎన్నికల్లో నలుగురు కొత్త అభ్యర్థులను బరిలోకి దించి ఓటమిపాలైన టిడిపి ఈసారి ఎలాగైనా గెలవాలని తీవ్రంగా ఆలోచిస్తున్న తరుణంలో వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కారూపానందరెడ్డి టిడిపితీర్థం పుచ్చుకోవడంతో ఒక్కసారిగా రైల్వేకోడూరులో సమీకరణాలు మారిపోయాయి. వైసీపీలో ఉన్న అసంతృప్తి నేతలు అందరిని టిడిపిలోకి లాగేందుకు ముక్కా కుటుంబం తీవ్రంగా ప్రయత్నిస్తూ ఉండడం, ఇప్పటికే పలు మండలాల్లోని నాయకులు వారితో టచ్ లో ఉండడం, ఈసారి ఎలాగైనా రైల్వే కోడూరులో టిడిపి జెండా ఎగరవేసి నియోజకవర్గంలో తమ సత్తాచాటాలని ముక్కారూపానంద రెడ్డి కుటుంబం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడంతో ఈసారి ఎన్నికలు నువ్వా నేనా అనేలా జరగడం ఖాయం అనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. నియోజకవర్గ టీడీపీ లో విశ్వనాథ్ నాయుడు, బత్యాల చంగల్ రాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్ కు తోడు ఇప్పుడు ముక్కా కుటుంబం కూడా చేరడం తో టీడీపీ శ్రేణులు గెలుపు పై బోలెడు ఆశలు పెట్టుకున్నాయి.

**సేవా కార్యక్రమాలతో జనం లోకి,,,**

రైల్వేకోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ముక్కా ఫౌండేషన్ పేరు తో రూపా నందరెడ్డి కుటుంబం జనంలో ఉండడం తో అనేక గ్రామాల ప్రజలు వారికి మద్దతు ప్రకటిస్తున్నారు.ఎవరికి కష్టం ఉన్నా,వైద్య సాయం కావాలన్న, ప్రార్థన మందిరాల నిర్మాణాలు కావాలన్న తమ వంతు సహాయం అందిస్తూ అందరికీ అండగా నిలుస్తున్నారు. రాజకీయం కంటే ప్రజా సేవ కే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ముక్కా కుటుంబం టీడీపీ లో చేరడం నిజంగా కలిసి వచ్చే అంశమే. మరి టీడీపీ అధిష్టానం వారి సేవలను ఏవిధంగా వాడుకుంటుందో వేచి చూడాలి,,,

**అంతా వికాషవంతమే,,,**

ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందుతున్న సేవలన్నిటికి కర్త,కర్మ,క్రియ ముక్కా సాయి వికాస్ రెడ్డి నే. ఎవరికి పెట్టాలన్న, ఏ సహాయం అందించాలన్న వికాస్ చేతుల మీదుగానే జరుగుతాయి. ప్రస్తుతం రాజకీయం సంబంధించి నాయకులను,కార్యకర్తలను కూడా వికాస్ రెడ్డే స్వయంగా కలిసి విజయానికి బాటలు వేస్తున్నారు. ముక్కా రూపానందరెడ్డి రాజకీయ అనుభవంతో తనయుడి నీ కూడా ప్రజా సేవలో ఉండేలా నిత్యం పని చేస్తున్నారు.మొత్తానికి ముక్కా కుటుంబం ద్వారా నియోజక వర్గం లో టీడీపీ పూర్వ వైభవం తెచ్చుకోవచ్చని పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. మరి చూడాలి ఏమి జరగనుందో,,,



ఈవిఎం హటావో దేష్ కో బచావో కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు

సూర్య
www.suryaa.com



## ఆర్టీసీ టూ డిపో కార్మికుల సమస్యలను పరిష్కరించండి

### - ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్,ఎండిలకి వినతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి రెండవ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీపీటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శుక్రవారం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి,ఎండి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 114 సర్వీసులు ఉండేవని,ప్రస్తుతం 77 సర్వీసులు మాత్రమే ఉన్నాయని,రద్దుచేయబడిన సర్వీసులను పునరుద్ధించాలన్నారు. సర్వీసులు రద్దుచేయడం వలన సిబ్బంది స్పేరులోకి వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. డిపో నందు మహిళా సిబ్బంది విశ్రాంతి గదిని ఏర్పాటు చేసి,పురుషుల విశ్రాంతిగదిని ఆధునీకరించాలన్నారు. గ్యారేజీ నందు వున్న ఆర్.ఓ.ప్లాంటును సెక్యూరిటి పాయింట్ వద్ద అమర్చి,సిబ్బందికి ఆర్.ఓ.ప్లాంటును అందుబాటులో వుండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండు నందు సి.సి. రోడ్డు వేయవలెనని,బస్టాండులోని మూత్రశాలలను ఆధునీకరించి,వాష్ రూముల సంఖ్య పెంచాలన్నారు. బస్సు పాస్ కౌంటర్ నందు ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయని,బస్సు పాస్ కాంట్రాక్టును రద్దుపరచి ఆర్.టి.సి. సిబ్బందిచే నడిపినచో సంస్థలో సిబ్బంది జాగ్రత్తగా పనిచేసి విద్యార్థులకు సౌకర్యంగా వుంటుందన్నారు. తదితర సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీటిడి ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ ఎస్.కె.హుస్సేన్,జిల్లా అధ్యక్షులు సిఏ బాబు,జిల్లా కార్యదర్శి బీ.సీ.శేఖర్,వన్ అండ్ టు డిపో మధు తదితరులు పాల్గొన్నారు.

## సోములవారి పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** రూరల్ మండలం సోమల వారి పల్లె పంచాయతీ పెన్నా నగర్ దర్గావీధిలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి శుక్రవారం సాయంత్రం గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనిక అక్క హరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జబివుల్లా,కమలాపురం మజీద్, మైనుద్దీన్,ముజాయిద్దీన్, రామచంద్రారెడ్డి, దస్తగిరి, బూసి, సురేష్, రవినాయక్,రసూల్, కొండయ్య, నాయబ్, సురేష్,హనుమంతు రెడ్డి,కిట్టు, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బొడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి ,రాష్ట్రా బిసి సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, టియన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు , 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ,40 పటాన్ కాలేజ్ ఛత్రిగడ్డ భాష,అంగడి శ్రీనివాసుల రెడ్డి,ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, నంగునూరు పల్లె రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి,బండారు గురప్ప,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆర్మీ జవాన్ మృతి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రామిరెడ్డి కుంట సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనం ఢీ కొని ఘటనలో ఆర్మీ జవాన్ మనోజ్ అక్కడికక్కడే మృతి చెందాడు . తిరుపతి, అంజి అను ఇరువురికి తీవ్రగాయలు కాగా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేసిన అనంతరం కడప రిమ్స్ కు తరలించారు. ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం గంజరపల్లె గ్రామానికి చెందినవారీగా స్థానికుల గుర్తించారు. పూర్తి వివరాలు తెలియల్సి ఉంది.

## ఆస్తి కోసం వేధిస్తున్న వ్యక్తులపై చర్యలు తప్పవు ఎస్సై

**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండ మండలం చాయి బండ గ్రామంలో గల షకీల, చాకిబండ గ్రామానికి చెందిన అమీర్ భాష రెండవ భార్య, ఆయన మహిళా తన తన భర్త యొక్క మొదటి భార్య కొడుకు మహమ్మద్ యాసిర్ మరియు అతని స్నేహితులు ఆస్తి కోసం వేధింపులకు గురి చేస్తున్నారని ఆత్మహత్యా ప్రయత్నం చేసినట్టుగా తెలిసినది, దీనిపైన చట్టపరమైన చర్యలు పోలీసు వారు తీసుకుంటారని ఎస్సై రమేష్ బాబు ప్రకటన ద్వారా విలేకరులకు తెలియజేశారు

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల పరిశీలన : ఈఆర్ఓ చంద్రమోహన్



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు, తదితర అంశాలపై మైదుకూరు ఈఆర్ఓ చంద్ర మోహన్, తహశీల్దార్ ఉమరాణి లు పరిశీలించారు. శుక్రవారం మండలంలోని చింతకుట,రామాపురం, గడిపాడు,సంజీవరెడ్డిపల్లె, పుల్లారెడ్డిపేట,దువ్వూరు, తదితర గ్రామాల్లోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలనచేశారు. ఈసందర్భంగా ఈఆర్ చంద్ర మోహన్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల సజావుగా జరిగేందుకు ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు ఎదురు కాకుండా ఉండేందుకు ముందుగా అన్ని కేంద్రాలను పరిశీలించి మౌళిక సదుపాయాలను పర్యవేక్షించడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరా, త్రాగునీరు, టాయిలెట్ తదితర వాటిపై ఆరా తీయడం జరిగిందని ఆయన వివరించారు. అయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాను పరిశీలించచామని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు ఉంటే వాటిని వెంటనే రెక్టిపై చేసుకోవాలని ఆయన బిఎల్ వోలకు సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పులు దొర్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్,డిఈఓ మధుసూదన్, బిఎల్ వోలు, విఆర్ ఓలు, పాల్గొన్నారు.

## నాపై దుష్ప్రచారాలను మానుకోవాలి

### -ఎంపీటీసీ కల్వకూరి రమణ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో ఉన్న కల్వకురి రమణ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేను విద్యార్థి సంఘం నాయకునిగా ఎదిగి అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి దాదాపు పది సంవత్సరాలు ప్రజలకు సేవ చేసి అనంతరం కొన్ని అనివార్య కారణాల వల్ల తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. అనంతరం నేను మరల టిడిపిని వీడి వైయస్సార్ పార్టీలో చేరుతున్నట్లు పుకార్లు వస్తున్నాయని అలాంటి అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. అదే పనిగొట్టుకొని కొంతమంది నాపై బురద చెల్లెందుకు కక్ష కట్టారని ఆయన తెలిపారు. ప్రస్తుతం నేను తెలుగుదేశం పార్టీలో ఒక సైనికుని వలె పని చేసి జరగబోవు ఎన్నికలలో పార్టీ విజయానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు యువ నాయకులు రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నా స్నేహితులను బంధువులతో కలసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రోషన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి నా వంతు పాత్ర పోషిస్తానన్నారు. కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రం లోని ఆలయాలను పగలగొట్టడానికి అటవీ శాఖ వారు ఎన్నికల ముందు రాద్ధాంతం చేస్తున్నారు అంటే దీని వెనుక వైసిపి కుట్ర పన్నుతుందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఓట్లు దండుకునేందుకు వైసిపి మైండ్ గేమ్ ఆడుతుంది అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం జ్యోతి క్షేత్రం సమస్య ను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ పాపయ్య పాల్గొన్నారు.

## సుభిక్ష పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

### -రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌డి విజయ జ్యోతి



**కలసపాడు మేజర్ న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో కానివ్వండి మంచి పరిపాలన రావాలంటే, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు గోపవరం మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి అందించిన పరిపాలన మరల రావాలంటే ఆమె కూతురైన షర్మిల తోనే సాధ్యమని, పేద, బడుగు , బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే అవుతుందని నిరుద్యోగ సమస్య పోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆమె పేర్కొన్నారు. రేపు రాబోయేటువంటి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలని ఆమె కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న దుష్ట చతుష్టయ పార్టీలను తరిమి కొట్టి, రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని, దాని వల్లనే అభివృద్ధి ,సంక్షేమం రెండు సమానంగా జరుగుతాయని మరియు అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తాయని కాబట్టి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆమె పిలుపునిచ్చారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, కడపకు స్టీల్ ప్లాంట్, రైతులకు రుణమాఫీ , రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు.

## కలుషిత ఆహారంతో అనారోగ్య పాలవుతున్న విద్యార్థులు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** కలుషిత ఆహారంతో యోగివేమన విశ్వవిద్యాలయ విద్యార్థులు తరచూ అనారోగ్య పాలవుతున్నారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలో గత వారం రోజులుగా ఫుడ్ పాయిజనింగ్ వల్ల వందలాది విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గతంలో కూడా ఇదే పరిస్థితి తలెత్తినప్పుడు ఆందోళన చేసిన విద్యార్థులను కేసులు పెట్టిస్తామని బెదిరించి వారి నోర్లను మూయించారన్నారు. వారి భోజనానికి సంబంధించిన ఖర్చులను ప్రభుత్వమే అందిస్తున్నప్పుడు యాజమాన్యం ఎందుకు వారికి పరిశుభ్రమైన ఆహారం అందించడం లేదని ఆయన ప్రశ్నించారు.

## టిడిపి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శిగా మొగల్ రంతుల్లా



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల లో పట్టణంలోని ఉద్దిగట్ట వీధికి చెందిన మొగల్ రహమతుల్లా (చిన్న) తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పోరుమామిళ్ల పట్టణంలోని కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. తెలుగుదేశం పార్టీకిచేసిన సేవలు గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చినందుకు రహమతుల్లా అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వం మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పార్టీ సీనియర్ నాయకులు రామ సుబ్బారావు సీతా వెంకట సుబ్బయ్య లేత్ మిషన్ షరీఫ్ నడిపి వెంకట సుబ్బయ్య చిన్నన్న సుబ్బారావు పార్టీ పట్టణ అధ్యక్షుడు మస్తాన్ ఎంపిటిసి రమణ పఠాన్ మొగల్ జిలాని భాష గిరి పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు భరోసా

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు భరోసా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని పొదుపు మహిళల అక్క చెల్లెమ్మలకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. నాడు చంద్రబాబుకి నేడు జగనన్న మధ్య తేడా గమనించాలని చెబుతూ, రానున్న ఎన్నికల్లోమహిళలు అందరు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కల్లూరు సర్పంచ్ శివలక్ష్మీ గత కోరిక మేరకు గ్రామ మహిళలందరికీ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, జడ్పీటీసీ జేష్టాది శారద, జేఏసీ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, సర్పంచ్ శివలక్ష్మీ, ఉప సర్పంచ్ నరేంద్ర రెడ్డి, సచివాలయ కన్వీనర్ పుల్లారెడ్డి, పిహెచ్ సి వైద్యులు శివప్రసాద్ రెడ్డి, మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు న్యాయం చేయమంటే అక్రమ అరెస్టులా

**- కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ఆగ్రహం**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీలో మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ విడుదల చేయడానికి నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపేందుకు కూడా అనుమతులు ఇవ్వకుండా హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమని రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిది వేల్పుల శ్రీధర్ విమర్శించారు.శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ పేరుతో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వ తీరు నిరసిస్తూ ధర్నా చేసేందుకు వెళుతున్నారని నెపంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని ఖండించారు.ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే,కేవలం 6 వేల టీచర్ ఉద్యోగాలకు డీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమా అని ప్రశ్నించారు.అనంతరం సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అన్ని వర్గాల వారు తీవ్రంగా నష్టపోయారన్నారు.ఏపీలో వైకాపా ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రతి ఏడాది జాబ్ క్యాలెండరును విడుదల చేస్తామని హామీ ఇచ్చి,ఈ నాలుగన్నరేళ్ల కాలంలో జాబ్ క్యాలెండరును ఇవ్వకుండా,తీరా ఎన్నికలు సమీపిస్తున్న వేళ కంటి తుడుపుచర్యల్లో భాగంగా తక్కువ పోస్టులతో గ్రూప్-2,డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేసిందని విమర్శించారు.రాష్ట్రం,దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** శ్రీ నారాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి రథోత్సవం ప్రతి పౌర్ణమికి నిర్వహించడం జరుగుతుందని శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో తెలిపారు ఈ రథోత్సవం జమ్మలమడుగు శ్రీ నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు గర్భాలయం చుట్టూ శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం ప్రతి పౌర్ణమి రోజు శ్రీవారి సేవ సమితి మరియు టీటీడీ ఆధ్వర్యంలో రథోత్సవం జరుగును. శనివారం రోజు ఉదయం 10 గంటలకు రథోత్సవం జరుగును. కావున భక్తాదులందరూ ఈ రథోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదల స్వీకరించాలని శ్రీవారి సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ గుప్తా , ట్రెజరర్ గుర్రం శ్రీనివాసులు, కమిటీ సభ్యులు గంగనబోయిన రాధాకృష్ణ తెలిపారు.

## వైకాపా పాలన పోయి..ప్రజా పాలన రావాలి

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్. రవీంద్రనాథ్ రెడ్డి**

**- బాబుషూరిటి..భవిష్యత్తు గ్యారంటీకీ అడుగడుగునా బ్రహ్మరథం**

**- టిడిపి- జనసేన ఉమ్మడి మేనిఫెస్టోతో పేదల జీవితాల్లో వెలుగులు**

**వేంపల్లె మేజర్ న్యూస్:**రాష్ట్రంలో వైకాపా పాలన పోయి..ప్రజా పాలన రావాలని పులివెందుల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి ఆయన బాబు షూరిటి..భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీరోడ్డు, అమ్మవారిశాలవీధి, శివాలయం వీధి వరకు టిడిపి-జనసేన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. అడుగడుగునా ప్రజలు ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి, సతిమణి లతారెడ్డి లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న వైకాపాను ఇంటికి పంపిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని, భవిష్యత్ తెలుగుదేశం పార్టీదేనన్నారు. టిడిపి-జనసేన ఉమ్మడి మేనిఫెస్టోతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, ఎన్ఎస్ దర్బార్, మడక శ్రీను, జబివుల్లా, రెడ్డి కిషోర్, మహమ్మద్, డక్కారమేష్ తదితరులు పాల్గొన్నారు.







## అభిమానులు, కార్యకర్తలు, నాయకులే నా సైనికులు

**- ఆనాడు పాలకొండ్రాయుడు టిడిపి పార్టీని భుజాలపై మోస్తే ఈనాడు నేను టిడిపి పార్టీని భుజాలపై మోస్తున్నాను**

**-వైసీపీ నుంచి వచ్చిన కోవర్టులను ఓటుతో తరిమికొడదాం**

**- లెక్క పక్కా చేసేంతవరకు నిద్రపోను**

**-ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి**

**అన్నమయ్య మేజర్ న్యూస్:** 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం రమేష్ కుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వని పక్షంలో తడాఖా చూపిస్తామని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అన్నమయ్య జిల్లా లోని సంబేపల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముక్తకంఠంతో హెచ్చరించారు. వైసీపీ నుంచి వచ్చిన కోవర్టులకు టికెట్ ఇస్తే తగిన గుణపాఠం చెబుతామని సూచించారు. మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి ఏ పార్టీలో చేరకుండా టిడిపి పార్టీని అంటిపెట్టుకొని ఉన్న కుటుంబం మా ఆర్ఆర్ కుటుంబం. రాష్ట్రంలో వైసిపి చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రతి గడపను తొక్కి తెలియజేశామన్నారు. ఎమ్మార్వో, సిఐల నుంచి కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ వైసీపీ నాయకులకు దాసులే అన్నారు. 63 వేల పైచిలుకు మందికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేయించానన్నారు. సర్వే వాళ్లకు డబ్బులు ఇచ్చి అధిష్టానానికి నాపై తప్పుడు సమాచారం ఇచ్చారు. ఎన్ని సర్వేలు చేసినా ఎంత తప్పుడు సమాచారం ఇచ్చిన టిడిపి టికెట్ నాకే వస్తుంది ఎమ్మెల్యేగా గెలిచి రాయచోటిలో టిడిపి జెండాను ఎగురవేస్తాం అన్నారు. రాయచోటిలో 3 వేల కోట్లతో అభివృద్ధికి శంకుస్థాపనలు చేస్తే ఎక్కడైనా అభివృద్ధి కనిపించిందా అని ఆరోపించారు. లెక్కలు పక్కా చేసేంతవరకు నిద్రపోను అని అందరి లెక్కలు తేలుస్తాననీ ఆత్మీయ సమావేశంలో తెలిపారు.

## అతివేగం యువతకు ప్రమాదం

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలం మండల కేంద్రంలోని యువత చాలావరకు పెడదోవ పడుతున్నారని విషయం ఊహించుకోవచ్చు ఇటీవల కాలంలో అనేక వరుస ఘటనలు జరుగుతున్నప్పటికీ కూడా యువత చాలా జాగ్రత్తగా ఉండాలని సమాజ సేవకులు హెచ్చరించారు ఎప్పుడైనా ద్విచక్ర వాహనంలో ప్రయాణం చేసేటప్పుడు అది వేగంగా డ్రైవింగ్ చేయకూడదని ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు ఎంతో విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న వేళ యువతకు ఇలాంటి విషయాల పైన అవగాహన కల్పించాల్సిన అవసరం సంబంధిత డిపార్ట్మెంట్ పైన మరియు సమాజ సేవకుల పైన స్వచ్ఛంద సంస్థల పైన ఉందని చెప్పవచ్చు ఇటీవల కాలంలో చిన్నపిల్లలు వాహనాల నడుపుతున్నప్పటికీ కూడా అధికారులు దృష్టి పెట్టకపోవడం బాధాకరం ఇంటి దగ్గర తల్లిదండ్రులు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకుని యువత ద్విచక్ర వాహనాల్లో బయలుదేరేటప్పుడు అది జాగ్రత్తగా వాహనాల నడపాల్సి ఉంటుందని ప్రముఖ సంఘ సేవకులు మేధావులు తెలియజేశారు ఇటీవల వీరబల్లి గడికోట రహదారి లో జరిగిన సంఘటనలు హృదయాన్ని ఎంతో కదిలించి వేసాయి అలాగే వీరబల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద రోడ్డు భవనాలు శాఖపై వారి నిర్లక్ష్యం స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ వేయకపోవడం అనేక ప్రమాదాలకు



కారణమవుతున్నాయి జరిగే ప్రమాదాలకు ప్రభుత్వ అధికారులు కూడా బాధ్యత వహించవలసి ఉంటుంది కారణం మితిమీరిన వేగంగా ప్రయాణించేటప్పుడు కంట్రోల్ చేయవలసిన బాధ్యత పోలీస్ శాఖ పైన ఉందని స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ వేయకపోవడం రోడ్ల భవనాల శాఖ పైన ఉందని ఇలాంటివారి నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి కాబట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా యువకులు జాగ్రత్తగా ప్రయాణించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటవ తరగతి ఉచిత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**-మండల విద్యాశాఖాధికారి గంగిరెడ్డి**



**చెన్నూరు మేజర్ న్యూస్:** ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ద్వారా చెన్నూరు మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకటవ తరగతి ఉచిత ప్రవేశాలకు మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఆన్లైన్ పోర్టల్లో రిజిస్టర్ చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి గంగిరెడ్డి తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశాలకు 25% సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఆన్లైన్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఆయా సచివాలయ పరిధిలోని విద్యార్థులు ఒకటవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అనాథ పిల్లలు,హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులకు 5 శాతం,ఎస్సీలకు 10 శాతం,ఎస్టీలకు 4 శాతం,బీసీ, మైనార్టీలకు,ఓసిలకు 6 శాతంసీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.జూన్ 2వ తేదీ 2018 నుండి 31 మే 2019 మధ్యలో జన్మించిన వారు అర్హులని తెలిపారు. http://cse.ap.gov.in వెబ్ సైట్‌లో సందర్శించాలన్నారు.

## బర్డ్ ఫ్లూవ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నెల్లూరు సరిహద్దు మండలం అయిన చిట్వేలు ప్రజలు బర్డ్ ఫ్లూపట్ల అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు .ప్రతి నిత్యం అనంపల్లి దగ్గర ఉన్న చెక్ పోస్ట్ లో పూర్తిస్థాయి నిఘా ఉంచి నెల్లూరు జిల్లా నుంచి ఏటువంటి పరిస్థితుల్లో కోళ్లు చిట్వేలి మండలంలోకి రాకూడదని ఆ సమీప ప్రాంత గ్రామము ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సరే కోళ్లను రవాణా చేసినట్లుగాని అక్కడి నుంచి వచ్చినట్టుగానే తెలిస్తే తక్షణమేవారిపైకి చర్యలు ప్రభుత్వం ఉపక్రమిస్తుందని హెచ్చరించారు. ఈ వ్యాధి ప్రమాదకరమైన వ్యాధి నీదానికి ముందు లేదని నివారణ ఒక్కటే మార్గమని నిరంతరం ప్రజల అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు జిల్లా పొదలకూరులో పూర్తిస్థాయిగా నిషేధించడం జరిగిందని వారు హెచ్చరించారు. మూడు నెలల పాటు బంధువులు స్నేహితులు బహుమతిగా ఇవ్వడం కానీ అవి తీసుకోవడం గానీ చేయకూడదని హెచ్చరించారు. ఇది కోళ్ల నుండి మనుషులకు వస్తుంది కోళ్లు క్రయవిక్రయాలు మూడు నెలల పాటు నిలిపేద్దాం బర్డు ఫ్లో నుండి మనల్ని కాపాడుకుందాం అన్నారు వ్యాధి పట్ల మీకు ఏమైనా సరే సందేహాలుఉంటే 7702775060 ఫోన్ నెంబర్ ను సంప్రదించవలసిందిగా అధికారులు కోరారు పశుసంవర్ధక శాఖ డిడి, ఎడి ప్రసాద్, డాక్టర్ భువనేశ్వరి, గోపాల మిత్రుల వెంకటసుబ్బయ్య, శివప్రసాద్ 162 సిబ్బంది నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రతి ఆలోచన ప్రజల కోసం ప్రతి పని భావితరాల బాగుకోసమే

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలోపుత్తా నరసింహారెడ్డి..



అందరికీ అండగా ఉంటానని గ్రామ ప్రజలతో పుత్తా..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** చంద్రబాబు ప్రతి ఆలోచన రాష్ట్ర ప్రజల కోసమే ఆయన ప్రతి పని భావితరాల బాగు కోసమే అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి అన్నారు, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వల్లూరు మండల పరిధిలోని కోట్లూరు పంచాయతీలో ఇంటింటికి వెళ్లి పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి గడప అభివృద్ధి చెందాల అన్నదే చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు, రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ అంటూ మోసపూరితమైన వాగ్దానాలను ఇచ్చి అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రజలపై పడి దోచుకోవడమే పనిగా ఉన్నారన్నారు, రాష్ట్రంలో ప్రతి కుటుంబం నష్టపోయిందన్నారు, ప్రజల కోసమే చంద్రబాబు ఆలోచన, ఆయన ప్రతి పని భావితరాల బాగుకోసమే అన్నారు, సంక్షేమ కార్యక్రమాలకు నాంది తెలుగుదేశం పార్టీనే అని పేర్కొన్నారు, ప్రజల కోసం రేపటి భవిష్యత్తు గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు, వెనక పడిపోయిన మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకిఅధికారంలోకి రావాలన్నారు, చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రి అయితే రాష్ట్రం లోని ప్రతి కుటుంబం అభిరుద్ధి చెందుతుం దన్నారు, ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపించాలని కోరారు, టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఇంటికి వివరి ంచారు, చెప్పిన మాట తప్పకుండా నెరవేర్చే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు, చంద్రబాబు అధికారంలోకి వస్తే పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయన్నారు, రైతులకు అండగా నిలుస్తారని తెలిపారు, కోట్లూరు పంచాయతీలో పుత్తా నరసింహారెడ్డి 130 కుటుంబాలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో పుత్త సాయి నరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, శీతోర్ పల్లి కూలూరు ప్రతాపరెడ్డి, మండల టీడీపీ కార్యనిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, రాఘవరెడ్డి, ఓబుల్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం ఎస్సీ



పుత్తాకు హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు



పెరాలసిస్ గల వ్యక్తిని పరామర్శిస్తున్న పుత్తా

సెల్ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దూరి సురేష్, రాజేష్, సుమన్, గోటూరు టిడిపి నాయకులుచల్లాసునీల్‌కుమార్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఓబులేష్ యాదవ్, కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు. ఏ ఒబయపల్లీ టిడిపి నాయకులు మామిళ్ళ చెన్నారెడ్డి, నిమ్మకాయలరమణారెడ్డి,నిమ్మకాయల కమలా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, కడప పార్లమెంట్ ముస్లిం మైనార్టీ టీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, కడప జిల్లా మైనార్టీ టిడిపి నాయకులు రెడ్డి కరీం, ఐటిడిపినబిరసూల్, ఇసుకపల్లి టీడీపీ నాయకులు వెంకట సుబ్బారెడ్డి, వెంకటేశాపురం నరసింహ, కృష్ణ రెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సద్దాం హుస్సేన్, రాఘవేంద్ర, ఇంద్రసేనారెడ్డి లక్ష్మిరెడ్డి, హరిసుబ్బారెడ్డిలక్ష్మిరెడ్డి, ఓబులేష్ యాదవ్,భాస్కర్, ఉపేంద్ర నాగిరెడ్డి సుబ్బరామిరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వాలంటీర్లకు అభినందన



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మదిలో నుండి పుట్టినవే గ్రామ సచివాల వ్యవస్థ గ్రామ వాలంటీర్ వ్యవస్థ అని అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధి చిలమకూరు గ్రామంలో ఎంబిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా వాలంటీర్ల సంక్షేమ పథకాలతో పాటు అక్కడి సమస్యలను కూడా పరిష్కరించాలానే ముఖ్యఉద్దేశంతో వాలంటీర్ల వ్యవస్థను తీసుకొ చ్చారని అన్నారు. ఈ పనికి గౌరవ వేతనమే ఇవ్వ డమే కాకుండా చేసిన సేవలకు సేవ రత్న,సేవా మిత్రా,సేవ వజ్ర ఇచ్చి సన్మానించు కోవడం ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశం అన్నారు. మండల పరిధిలోని 14 సచివాలయా లకు సంబంధించి, 207మంది వాలంటీర్లు ఉండగా, నిడ్జి, మాలె పాడు,పెద్దన పాడు, తిప్పలూరు, పొట్లదుర్తి, గ్రామ సచివాలయం సంబంధించి 5 మందికి సేవరత్న( ఒక్కొక్కరికి 30,000),186( ఒక్కొక్కరికి 15000) మందికి సేవా మిత్రగా ప్రభుత్వం ఎంపిక చేయగా, ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుదీర్ రెడ్డి, యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు గరిశా మదన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి, రఘునందన్ రెడ్డి, డేవిడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీ టీసీలు నాయకులతో, దుశ్యాలువాలు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది అధికారులు ప్రజాప్రతి నిధులు హాజరయ్యారు.



# 8వ రోజు సాగిన వైసీపీ ఎన్నికల ప్రచార హోరు

## తమ గెలుపును బాధ్యతగా తీసుకుంటున్న ప్రొద్దుటూరు ప్రజలు - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలో వైసీపీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార హోరు 8వ రోజు భారీ స్పందన తో సాగింది. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి తో పాటు తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి, వైసీపీ నాయకులు వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానించి జగన్ పాలన పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి గడపకి జగనన్న సంక్షేమ పథకాలు అందడంతో తిరిగి వైసీపీ నే గెలిపించుకుంటామని 7 వార్డు ప్రజలు చెబుతు న్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ప్రజలంతా ఏకపక్షంగా ఓటేసి ఎమ్మెల్యే గా తనను, ఎంపీగా అవినాష్ రెడ్డిని, సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ని తిరిగి గెలిపించుకోవడం ప్రజలు తమ బాధ్యత గా భావిస్తున్నారని తెలిపారు. వార్డులో మిగిలిన వార్డుల లాగానే తమ ప్రచారానికి విశేష స్పందన లభించిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధి, వార్డులో స్థానిక నాయకత్వం వార్డు ప్రజలతో మమేకమైన తీరును చూసి తమ విజయం పట్ల సంపూర్ణ విశ్వాసంతో వున్నామని వివరించారు. వలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ప్రవేశ పెట్టిన సీఎం జగన్ మోహన్ రెడ్డి త్వరగా, వేగవంతమైన సేవలను ప్రజలకుఅందేలాచేసిగ్రామ స్వరాజ్యాన్ని స్థాపించా



రని కొనియాడారు. ప్రజలు ధర్మానికి మద్దతుగా నిలవాలని సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, పాల్గొన్న 7వ వార్డు కౌన్సిలర్ గుర్రం లావణ్య, ఇన్చార్జి గుర్రం ప్రకాష్, కమ్మక్క, వైసీపీ నాయకులు ఓబన్న, వీరయ్య, రవికుమార్, చంద్రశేఖర్, లక్ష్మీరెడ్డి, లింగమయ్య నారాయణరెడ్డి, మహేష్ మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, వైయస్సార్సీపి ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల రథసారథులు వాలంటీర్లు

## - 35వ వార్డు కౌన్సిలర్ ఎస్.వి.రమణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల రథసారథులు వాలంటీర్లు అని 35వ వార్డు కౌన్సిలర్ ఎస్.వి.రమణలు కితాబునిచ్చారు.వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 35వ వార్డు పరిధిలోని రాజానగర్ సచివాల యంలో వాలంటీర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమపథకాలనుపారదర్శకంగాఅమలు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి 50 కుటుంబాలకు ఓ వాలంటీరును నియమించారని, తద్వారాపథకాల లబ్ధి నేరుగా లబ్ధిదారులకు అందుతోంద న్నారు.ప్రతి ఏడాది ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను ప్రోత్సహించే ఉద్దేశంతో వాలంటీర్లకువందనంకార్యక్రమాన్నినిర్వహిస్తోందన్నారు.ఇందులోభాగంగా కౌన్సిలర్ ఎస్.వి.రమణ ఆధ్వర్యంలో కౌన్సిలర్లను సన్మానించారు. ముఖ్యంగా సేవా వజ్రకుఎంపికైనవాలంటీర్‌మురళినిప్రత్యేకంగాఅభినందించారు.ఈ కార్యక్రమంలోసచివాలయం కన్వీనర్లు కే.రామప్ప,పాపిరెడ్డి,సచివాలయం అడ్మిన్ రవి శ్రీకాంత్,ఎడ్యుకేషన్ సెక్రటరీ వెంకటేష్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు ఆర్‌టిఈ యాక్ట్ ద్వారా ప్రవేశం



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ సమగ్ర శిక్ష విద్య హక్కు చట్టం 2009 ప్రకారం 2024-2025 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లోఒకటవ తరగతిలో చేర్పించడానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓలు వెంకటరమణ,త్యాగరాజు, నాగ సుబ్బరాయుడులు తెలిపారు. శుక్రవారం ములకలచెరువు, తంబళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయాలలో ఆర్ టి ఈ ఆక్ట్ ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఫ్రీ ఎడ్యుకేషన్ కోసం ఒకటవ తరగతిలో ప్రవేశానికి తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసి వర్గాలు,అనాధ, దివ్యాంగులు, హెచ్ఐవి బాధిత పిల్లలు అర్హులన్నారు. అర్హులైన పిల్లల తల్లిదండ్రులు స్థానిక సచివాలయం, ఎంఆర్సి, సంబంధిత పాఠశాలల నుండి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన వారు ఈనెల 23 నుండి మార్చి 14వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు టోల్ ఫ్రీ నెంబర్ 18004258599కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయమై 25%ఉచిత ప్రైవేట్ విద్యపై కార్యాలయాలు ఎదుట పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రిజెక్ట్ అయిన హౌసింగ్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయించాలి

## వీఆర్వోలను ఆదేశించిన తహసీల్దార్ మురాషావలి

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** వివిధ కారణాలతో రిజెక్ట్ అయిన హౌసింగ్ లబ్ధిదారులను పిలిపించి శనివారం లోగా రిజిస్ట్రేషన్ చేయించాలని వీఆర్వో లకు తహసీల్దార్‌మురాషావలిఆదేశించారు.మండలకేంద్రమైనసిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వీఆర్వోల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్‌మాట్లాడుతూఇప్పటివరకు జరిగిన హౌసింగ్ రిజిస్ట్రేషన్ పత్రాలను విజయవాడనుంచిరాగానేవీఆర్వోలుప్రింట్ తీసి ఇవ్వాలని సూచించామన్నారు. మండలంలోని 40 పోలింగ్ బూతులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ బూతుల్లో నీటి వసతి, కిటికీలు, తలుపుల మరమ్మత్తులు చేయించి ర్యాంపింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని వీఆర్వో లను ఆదేశించామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మాధవిలత, ఆర్ఐ అనురాధ, వీఆర్వోలు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## పొన్నవోలు పిహెచ్సీ వైద్యాధికారిణి రంగలక్ష్మి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మార్చి 3 నుంచి జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొన్నవోలు పిహెచ్సీ వైద్యాధికారిణి రంగలక్ష్మి పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన సిద్దవటం ఎంపిడిఓ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలకు, వాలంటీర్లకు, ఆశా కార్యకర్తలకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0–5 వయసు కలిగిన పిల్లలకు పోలియో రహిత సమాజం కోసం పల్స్ పోలియో చుక్కలను 100 శాతం పూర్తి చేయాలన్నారు. మార్చి 3వ తేదీన కేంద్రాల వద్ద 4,5 వ తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాలన్నారు.పోలియోచుక్కలువికటిస్తే వెంటనే పిహెచ్సీ కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శంషాద్ బేగం, సూపర్వైజర్లు రామ్మోహన్, పద్మావతి, రూట్ అధికారులు కాలేబు, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, నమ్మకాన్ని నిలుపుకుంటా

## – ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తనపై నమ్మకంతో అప్పగించిన మైదుకూరు నియోజకవర్గ అబ్జర్వర్ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, నమ్మకాన్ని నిలుపుకుంటానని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం తనను మైదుకూరు నియోజకవర్గ పరిశీలకునిగా (అబ్జర్వర్) వైయస్ఆర్సిపి కేంద్ర కమిటీ గురువారం ప్రకటించిందని, కడప ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి, జిల్లా వైయస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కె. సురేష్ బాబు, మైదుకూరు శాసనసభ్యులు యస్. రఘు రామిరెడ్డి, పార్టీ అధిష్టానం తన మీద నమ్మకం ఉంచి, తనను మైదుకూరు నియోజకవర్గ పరిశీలకునిగా (అబ్జర్వర్) నియమించినందుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడానికి, మైదుకూరు నియోజకవర్గం లో యస్. రఘురామిరెడ్డిని ఎమ్మెల్యే గా అఖండ మెజారిటీతో గెలిపించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన తోట శివ సాయి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో రాంనగర్ వీధి నందు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాలను అనుసరించి గ్రామపంచాయతీ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు శుక్రవారం గ్రామ పంచాయతీ స్థానిక ఉప సర్పంచ్ తోట శివ సాయి భూమి పూజను నిర్వహించారు. అ వీధి స్థానికులు తోట శివ సాయికి ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి హెచ్ రమేష్ బాబు, గణేష్, లక్ష్మయ్య వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

## టిడిపి జనసేన సమిష్టి కృషితో ముందంజ – టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి




ఐదో వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన నాయకుల సమిష్టికితో జమ్మలమడుగు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దేవగుడి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బాబు శూరిటీ– భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా సంజామలమోటునందుటిడిపి నాయకులు జనసేన నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జనసేన నియోజకవర్గ కార్యదర్శి డాక్టర్ నాగార్జున మరియు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి 5వ వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలుకరించారు ఈ సందర్భంగా వారికి వార్డులో ఏమన్నా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా, తనను జమ్మల మడుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి దేవగుడి యూత్ బాల పుల్లారెడ్డి బ్రదర్స్ జగదీష్ నాగార్జున రామ్మోహన్ మంత్రి శ్రీను మునీశ్వర్ రెడ్డి కుమార్ బాలాజీ వెంకట కృష్ణయ్య చౌరెడ్డి వెల్లాల శీను వెంకటరమణ రవి నాగరాజు ఓబులేసు వెంకటేష్ భాగ్యమ్మ అలాగే నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.




వార్డులోని ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ ఉన్న భూపేష్ రెడ్డి

# కడపలో రేనాటి సూర్యచంద్రుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

## రేనాటి సూర్యచంద్రుల స్మారక సమితి అధ్యక్షులు – నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడపలో రేనాటి సూర్య చంద్రులు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేయాలని రేనాటి సూర్యచంద్రుల స్మారక సమితి అధ్యక్షులు, నంద్యాల పార్లమెంటు సభ్యులు శ్రీ పోచా బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు.నిన్న ఉయ్యాల వాడ నరసింహారెడ్డి 177 వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కడప నగరంలో రేనాటి సూర్య చంద్రుల విగ్రహాలు ఏర్పాటు కోసం చాలా మంది ప్రయత్నం చేస్తున్నారని ఈ మధ్యనే ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, బైరెడ్డి రామకృష్ణారెడ్డి కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వైయస్ అవినాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారని ఇందుకోసం తానుకూడాసహకరిస్తామన్నారు. కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డితో మాట్లాడి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండల సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిమాట్లాడుతూరాయలసీమకే కాకుండా యావత్ భారతదేశానికే తొలి స్వాతంత్ర సమరయోధులుగా కీర్తించబడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కలియుగ దానకర్ణుడుగా పేరొందిన బుడ్డా వెంకటరెడ్డి విగ్రహాలు కడప నగరంలో ఏర్పాటు కోసం ఎం తగానో కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లాలో రేనాటి సూర్యచంద్రుల స్మారక సమితి అధ్యక్షులు నంద్యాల పార్లమెంటు సభ్య లను కూడా కలిసి వినతిపత్రంసమర్పించడంజరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డా.తవ్వా వెంకటయ్య, సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన గ్రంథాలయం సహాయ పరిశోధకులు డా. భూతపురి గోపాలకృష్ణ వక్తలుగా పాల్గొన్నారు



# వైయస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు ప్రత్యేక పూజలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పులివెందుల పట్టణ నగరిగుట్టలో అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వైయస్ అవినాష్ రెడ్డి తండ్రి ప్రజా నాయకుడు వైయస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న వైకాపా నాయకుడు పద్మనాభ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ భాస్కర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని దీర్ఘాయుష్షుతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి ఇతర వైకాపా నాయకులు ప్రత్యేకతలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.






ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ వేణుగోపాల్

# ఓటు హక్కు మీ జన్మ హక్కు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆదేశాల మేరకు సస్టైనబుల్ ఆర్గనైజేషన్ ఫర్ స్పీకర్స్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణంలో ఉన్న శ్రీ షిరిడి సాయి డిగ్రీ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులకు ఈరోజుఓటు హక్కుల విలువల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్, ఏఎస్ఐ మురళి యాదవ్, కాలేజీ ప్రిన్సిపాల్ సుధా, సస్టైనబుల్ ఆర్గనైజేషన్ ఫర్ సీకర్స్ చైర్మన్ జే. నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కు "ఓటు", ప్రజాస్వామ్యంలో శక్తి వంతమైన ఆయుధం ఓటు హక్కు అని మన ప్రాంతాలను అభివృద్ధి చేసు కోవాలంటే మంచి పాలకులు అవసరంఅని,మంచి పాలకులను ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉపయోగించు కోవాలని తెలిపారు. ఏఎస్ఐ మురళి యాదవ్ మాట్లాడుతూ ఓటే వజ్రాయుధం ఓటు వేయకపోతే నీ భవిష్యత్ శూన్యం యువత తెలిపారు.ఒకే ఒక్క ఓటుతో ప్రధానమంత్రి పదవి కోల్పోయిన వారున్నారని ఒక్క ఓటుతో అధికారం చేపట్టిన వారు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరు ఓటుతో హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సస్టైనబుల్ ఆర్గనైజేషన్ ఫర్ సీకర్స్ చైర్మన్ నరసింహ ప్రసాద్ మాట్లాడుతు యువత ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికలలో ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించు కోవాలని దేశ భవిష్యత్తు, సుపరిపాలన అందించే పాలకులపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ర్యాలీ లో పాల్గొన్నవిద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విక్షిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి, జూటూరు విజయ్ కుమార్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతరా బృందం పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన దృశ్యం

# అభివృద్ధి,సంక్షేమం జగన్ కే సాధ్యం

– 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డుకు భూమి పూజ

– ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



సిమెంట్ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని ఆయనకు అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళు అని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరు లోని ప్రొద్దుటూరు రోడ్డు అధ్వానంగా ఉండడంతో అక్కడ 20 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపించడం లేదని పచ్చ కామెర్లు అయిన వారికి ప్రపంచం అంతా పచ్చగా అయిపిస్తుందని అలాంటిది ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించడం లేదని ఆయన విమర్శించారు .2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి చేయలేదని, పేదలకు ఒక్క ఇంటి స్థలంకూడా మంజూరు చేయలేదని రఘురామిరెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కొన్ని వేల ఇంటి స్థలాలను పేదలకు మంజూరు చేసిందని అది అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఎప్పటినుంచో ఒకే పి హెచ్ సి ఉండేదని ప్రస్తుతం మండలం లోని చింతకుంట గ్రామంలో నూతనంగా పిహెచ్సీ ని నిర్మించడం జరుగు తుందని అక్కడ ఇద్దరూ వైద్యాధికారులు కూడా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఇదిఅభివృద్ధికాదా అని ఆయన ప్రతిపక్షాలపై మండిపడ్డారు. వైయస్ జగన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినతర్వాతరాష్ట్రంలోసచివాలయాలు ,వైఎస్సార్ హెల్త్ సెంటర్లు వైయస్సార్ రైతు భరోసాలను నిర్మించి అక్కడే ఉద్యోగుస్తులను ఏర్పాటు చేయడం జరిగిం దని, ప్రతి గ్రామ ప్రజలు మండల కేంద్రానికి వెళ్లకుండా ఆయా సచివాల యాల్లో పనులు చేయించుకుం టున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఇదిఅభివృద్ధి కాదా అని ఆయనఅన్నారు. నేలటూరు గ్రామంలో కుందూనది వరద వచ్చినప్పుడు గ్రామంలోకి నీరు వస్తున్నాయని గ్రామస్తులు తెలపడంతో రెండు కోట్ల 20 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. బుక్కయ్య పల్లెలో 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డుకు ఇటీవల భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లెల్ల గ్రామ సచివాలయ పరిధిలో గడపగడపకు వెళ్ళి నప్పుడు బాకరావుపేట గ్రామస్తులు రోడ్డు అద్వానంగా ఉంది మాకు అది ఒకటి వేయించండి అని తెలపడంతో వెంటనే 35 లక్షలరూపాయలతోటెండర్‌పిలవడం జరిగింద న్నారు .ఆ రోడ్డు పనులకు శనివారం భూమి పూజ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. దువ్వూరు నుంచి కామనూరు వెళ్లే రోడ్డు చాలా అధ్వానంగా ఉండడంతో మూడు కోట్ల రూపాయలతో రోడ్డును వేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇవన్నీ అభివృద్ధి పనులు కావా ప్రతిపక్ష పార్టీలకు కనిపించడం లేదా అని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వ కంటే అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ముందంజలో ఉందని ,ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంను ఆదర్శంగా తీసుకుంటున్నాయని రఘురామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఈఈ డి.వి. నరసింహారెడ్డి,డిఈఈ పి. లక్ష్మీనరసింహులు,ఏఈ బాబా అభిలాస్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ దండు చెన్నరాయుడు, ఉప సర్పంచ్ కొట్టే మురళి, వై కాపా నేత, కాంట్రాక్టర్ సంఘన హరినాద్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వివి స్వామి, చిరాకి మహబూబ్ బాషా, కానాల ఓబుల కొండారెడ్డి,కోగటం వీరారెడ్డి, బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి,ఎం రాజశేఖర్ రెడ్డి, వై. చంద్ర ఓబులరెడ్డి, బందే ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపిఎస్ఆర్టిసి పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం

– హాజరైన సంస్థ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి – ఆర్టీసీని లాభాల బాటలో నడిపించడమే లక్ష్యం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ పక్కన పెట్రోల్ బంకును ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి ప్రారంభించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి,ఏపీఎస్ఆర్టీసీ ఎక్స్ అఫీషియో ఎండి కమిషనర్ ద్వారకా తిరుమలరావు, ఏపీఎస్ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి,మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,వార్డు కౌన్సిలర్ ముబీనాలను మదనపల్లి వన్ డిపో మేనేజర్ మూరే వెంకట రమణారెడ్డి ఆధ్వ ర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈసందర్భంగా తొలుత శిలాఫలకాన్ని ఆవి ష్కరించి, అనంతరం పెట్రోల్ బంక్ ఆఫీస్ గదిని పెట్రోల్ పంపును ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రయాణి కులకు నాణ్యమైన సేవలు అందించ డంతోపాటు ఆదాయ వనరులు పెంచుకోవడంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే పెట్రోల్ బంకులు ఏర్పాటు,కార్గో పార్సిల్,కొరియర్ సర్వీస్, ఆర్టీసీ స్థలాలను లీజుకి ఇవ్వటం,షాప్‌రూములఅద్దె వంటివి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కేవలం టిక్కెట్ ద్వారా వచ్చే ఆదాయానికే పరిమితం కాకుండా కొత్త ఆదాయ వనరులను పెంచుకోవడం జరుగుతోందని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 40 పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయ నుండగా ఇప్పటికి ఎనిమిది ఏర్పాటు చేయడం జరిగిందని మరికొన్ని పురో గతిలో కొనసాగుతు న్నాయన్నారు.ఆర్టీసీ 2500 బస్సులు కొనుగోలు చేయడం జరిగిందని ఇవి వచ్చేవారం నుండి ప్రతి నెల ఆర్టీసీలోకి కొత్త బస్సులు వచ్చి చేరుతాయని స్పష్టం చేశారు.అలాగే వెయ్యి అద్దె బస్సులు, ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయిన్నారు.దేశంలోనే మెరుగైన ప్రజా రవాణా సంస్థగా సౌకర్యాలు కల్పించడంలో ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అభివృద్ధి చేయడం జరుగు తుందని చెప్పారు.అనంతరం ఎండి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రతి రూపాయికి జవాబుదారితనం ఉంటుందని సంస్థను ఆదరించాల్సిన బాధ్యత ప్రజలు,ప్రయాణికులుఅందరిపైఉందని పేర్కొన్నారు.సంస్థ నాణ్యమైన సేవలను అందిం చడంలో ముందుం టుందని పేర్కొన్నారు. వచ్చేవారం నుండిసూపర్‌లగ్జరీ, లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్,పల్లె వెలుగుతోకొత్తబస్సులు వచ్చి చేరుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్టీసీ సిబ్బంది, ఆర్టీసీ యూనియన్ నాయకులు,ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ విడుదల చేయాలని పోరాడితే అక్రమ అరెస్టులా?

డిసిసి మైనార్టీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్



**రాయచోటి, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి బిడ్డ పిసిసి చీఫ్ షర్మిలా రెడ్డికి విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. దగా డీఎస్సీ వద్దు మేఘ డీఎస్సీ విడుదల చేయాలని కోరుతూ విద్యార్థి విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ నాయకులు పోరాడుతుంటే అక్కడికక్కడే అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన రాజకీయ పార్టీలు త్వరలో భూస్థాపితమవుతాయని ఆయన జోస్యం చెప్పారు.శుక్రవారం తమపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈనెల 26న జిల్లా కేంద్రం అనంతపురంలోని జూనియర్ కళాశాలలో జరుగు 'న్యాయ నిర్మాణ సభ'ను జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు, అభిమానులకు, కాంగ్రెస్ ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ముఖ్య అతిథులు గా, ప్రత్యేక హొనితులుగా సి డబ్ల్యూ సి గౌరవ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం హాజరవుతున్నారని చెప్పారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజక వర్గాల, పట్టణ, మండలాల నాయకులు తమ బృందాలతో భారీ స్థాయిలో హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్ బాష, జిల్లా జనరల్ సెక్రెటరీ పటాన్ మహమ్మద్ అలీఖాన్,జిల్లాసేవాదళ్‌అధ్యక్షుడు అమీర్‌భాష, జిల్లాఎస్సీసెల్‌అధ్యక్షుడు మంజునాథ, పట్టణ అధ్యక్షుడుఖాధర్‌ఖాన్,మండల అధ్యక్షులు జాఫర్, నూరుల్లా,వెంకటసుబ్బయ్య, ఇతరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో పరిస్థితులు అధ్వానం

పట్టించుకోని అధికారులు – ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్



**కడప మేజర్ న్యూస్ :** యోగివేమన విశ్వవిధ్యాలయంలో ఆహారం కలుషితం అయి తీవ్ర అస్వస్థకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను వైస్ ఛాన్సెలర్ చింత సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, ఇతర అధికారులు పరామర్శించకపోవటం దారుణం అని ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు, శుక్రవారం ఆర్ ఎస్ యు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ క్యాంపస్ హాస్టల్స్ లో సంవత్సరాల తరబడి సమస్యలు నెలకొని ఉన్నాయని పరిష్కరించాలని విద్యార్థులు అడుగుతున్న నామమాత్రంగా స్పందించడం తప్ప ఏం చేయలేదని అన్నారు, అయితే విద్యార్థినిలు తిన్నా ఆహారం విషమయం కావడంతో ఆసుపత్రిపాలు కావడం చూస్తుంటే యూనివర్సిటీ లో ఎంతటి అద్వాన్న పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచన్నారు. యూనివర్సిటీలోని అన్ని హాస్టల్స్ లో కూడా నాణ్యమైన ఆహారం పెట్టడం లేదని, నిర్లక్ష్య ధోరణి తో అధికారులు, వర్కర్స్ వ్యవహారిస్తున్నారని, దీని పర్యావాసానం ఈ రోజు కలుషిత ఆహారం అని, ఇకనైనా ఎసి గదులలో ఉన్న యోగివేమన విద్యాలయం చింత సుధాకర్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యలు అధికారులు స్పందించ కోకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప నగర అధ్యక్షుడు హరి. ప్రమోద్. విశ్వ. శ్యామ్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని విజయవంతం చేద్దాం..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా కేంద్రంలోని, అన్నమయ్య సర్కిల్ వద్ద గల డాక్టర్ బాబు జగజ్జివన్ రావు భవన్ లో ఈనెల 27వ తేదీ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నిర్వహిస్తున్న సమావేశానికి తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని తంబళ్లపల్లె నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, ఎంఎస్పి జిల్లా నాయకులు వెంకటప్ప, నియోజకవర్గ కో-ఇన్చార్జ్ తిరుపాల్ మాదిగలు కోరారు. ఈ మేరకు శుక్రవారం ములకల చెరువు మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై ఇటీవల సుప్రీం కోర్టులో వాదోప వాదనలు జరిగి జడ్జిమెంట్ రావాల్సి ఉంది. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులతో సమీక్షా సమావేశాలను మందకృష్ణ మాదిగ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తిరుపతి పట్టణంలో ఈనెల 27వ తేదీ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నారాయణ, పెద్దన్న,ప్రసాద్ నాయుడు, కృష్ణప్ప,మల్లికార్జున, రాఘవ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్‌గా మాధవిలత బాధ్యతలు స్వీకరణ

**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం డిప్యూటీ తహసీల్దార్‌గా మాధవిలత శుక్రవారంబాధ్యతలు స్వీకరించారు. కడప కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న మాధవిలత బదిలీపై సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



## ఆసరా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...



ఉత్తమ వాలంటీర్లకు అవార్డు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** పెద్దమండ్యం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నాలుగో విడత ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను సామాజికంగా ఆర్థికంగా అన్ని విధాలఆదుకోవడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వివిధ సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు ప్రతి ఒక్కరికి లబ్ధి చేయడములో కోసం వాలంటీర్ వ్యవస్థ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలిచర్ల సొసైటీ బ్యాంక్ చైర్మన్ కడప సుధాహార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం డి ఆర్ డిపిడి సత్యనారాయణ, ఏరియా కోఆర్డినేటర్ సురేష్ కుమార్ రెడ్డి ,ఎంపీపీ పూర్ణచంద్ర కా రమేష్ ముఖ్యమంత్రి చేసిన పథకాలు వివరించారు, అనంతరం ఉత్తమవాలంటీర్లకుపురస్కారాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమణయ్య ఇఓ ఆర్ డి శ్రీధర్ రావు, జనార్ధన ,జడ్పిటిసి పీరమ్మ దొరస్వామి ,వైస్ ఎంపీపీలో చంద్ర రెడ్డి, శారదమ్మ, రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నజీర్ అహ్మద్ ,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కోసూరు రామకృష్ణ ,మండలకన్వీనర్ ఎం చాంద్ బాషా ,కోఆప్షన్ నెంబర్ ఖాదరవల్లి ,సర్పంచులు భాష , విశ్వనాథ , పద్మావతి తిరుపాల్ నాయక్ ,విజయ్ కుమారి, సరస్వతి ,భయ్యా రెడ్డి ,ఎంపీటీసీలో జయ రామ,రవి తేజ, గీత రెడ్డి ,మాజీ సర్పంచ్ సాంబ రెడ్డి ,రెడ్డేప్ప రెడ్డి,వైసిపి నాయకులు కేశవ,తిరుపాల్, చంద్రమోహన్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి ,చంద్ భాష, డిప్యూటీ తాసిల్దార్ గౌరీ శంకర్ ఆర్ ఐ రమేష్ ,ఏపిఎం మధుశేఖర్‌బాబు, ఏపీవో మురళి, పంచాయతీ కార్యదర్శులుఖాదర్బాషా,శైలజ,శేషాద్రి అయేషాబాలాజీ ,ఓబులమ్మ, లక్ష్మీ ప్రసన్న, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్
**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం
**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ముస్లిం మైనార్టీలు అంటే ఇంత నిర్లక్ష్యమా

రెండవ రోజు కొనసాగుతున్న నిరాహార దీక్షలు - జామియా మసీదు కమిటీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ హుస్సేని



**రాయచోటి, మేజర్ న్యూస్:** ఈ ప్రభుత్వం మీది అంటూ ప్రకటనలు ఇస్తే సరిపోదు. ఆచరించాలన్నారు. అధికారం లేని పదవులు కాదు అధికారంతో కూడిన పదవులతో పాటు చట్టసభలో సరైన న్యాయం చేయలి. అప్పుడు మన ముస్లిం మైనార్టీ హక్కుల గురించి మనమే పోరాడుకుంటాం అని జామియా మసీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు, ఆక్టివిస్ట్ డాక్టర్ హుసేని అన్నారు. రాయచోటి పట్టణంలోని షాహి జామియా మసిదు స్థలం కోసం రెండో రోజు కొనసాగుతున్న ముస్లిం మైనార్టీల నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలోరాయచోటి ఓనర్స్, డ్రైవర్స్ టాక్సీ స్టాండ్ అసోసియేషన్ సభ్యులు, జామియా మండియా అసోసియేషన్ సభ్యులు, సహారా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు గంపగుత్తుగా 2014, 2019 ఎన్నికల్లో ఓట్లు వేయకపోతే ఆ రెండు పార్టీలు విజయం సాధించేది కాదన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల పట్ల నిర్లక్ష్యం చూపి ఫలితం అనుభవించింది అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ మసీదు స్థలం కేటాయించే విషయంలోముస్లింలకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లోఇరుపార్టీలకుముస్లింమైనార్టీల మద్దతు ఉండబోతు న్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు ముస్లింల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం మాని మాతో సహకరించాలన్నారు. మాకు న్యాయం జరిగినంత వరకు ఈ పోరాటం ఆగదు అన్నారు. అత్తర్ అజీజుర్ రహ్మాన్, ఖదీర్,తాలిబఅలిఖాన్,అమీర్, న్యూ ఆంధ్ర ముబారక్ తదితరులు పాల్గొన్నారు.



మసీదు స్థలం కోసంనిరాహార దీక్ష చేపట్టిన డాక్టర్ హుస్సేనికు మద్దతు తెలుపుతున్న పెద్ద మదరస బాల విద్యార్థులు

## వైవియు హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య



**కడప మేజర్‌న్యూస్ :** కడప జిల్లా యోగి వేమన యూనివర్సిటీలోని హాస్టల్ లో ఉన్నటువంటి విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ కావడం వలన హుటా హుటిన వారి తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి చేతులు దులుపుకునిన యూనివర్సిటీ సిబ్బంది ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య మండి పడ్డారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైవియు లో అశ్వస్థకు గురైనటువంటి విద్యార్థులకు మంచి పర్యవేక్షకులను ఏర్పాటు చేసి వైద్యం అందించాలని రిమ్స్ హాస్పిటల్ సిబ్బందికి చెప్పడం జరిగింది అన్నారు. అలాగే విద్యార్థులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి విజయ, జిల్లా కన్వీనర్ రాహుల్, రాజా తదితరులు పాల్గొన్నారు.

సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# అన్ని రంగాల్లో వైకాపా విఫలం

– బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలం చెందిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి,బస్టాండు వద్ద ప్రజాపోరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపోరు జరుతోందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు ఇస్తుంటే.. సిఎం జగన్ తాను ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నార న్నారు. మోడీ సూపరిపాలనతో దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందన్నారు, ప్రపంచమంతా మోడీ నాయకత్వాన్ని కీర్తిస్తుందన్నారు. రానున్న కాలంలో ఆర్థికరంగం 3వ స్థానంలోకి భారత్ చేరుతుందన్నారు. దశాబ్దాల తరబడి ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఘనత ప్రధాని మోడీ దేనన్నారు. దేశంలోని అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు, కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్, ఆయుస్మాన్ భారత్, ఉచిత రేషన్, బేటిపడావో-బేటి బచావో, సుకన్యసమృద్ధి యోజన, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు తదితర ప్రజా సంక్షేమకార్యక్రమాలుచేపట్టారన్నారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా నేతలు గాలి హరి ప్రసాద్, సుస్మా, మహేశ్వరరెడ్డి, సుమన్, సునీల్, శ్రీరాములు, విష్ణు, హరికృష్ణ, కిరణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యాశాఖ కార్యాలయంలో వెలసిన సమాచార హక్కు చట్టంబోర్డు

సూర్య దినపత్రిక వార్తకు స్పందన




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రం లోని విద్యాశాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు లేని విషయం సూర్య దినపత్రిక లో విద్యాశాఖ కార్యాలయంలో కనిపించిన సమాచార హక్కు చట్టం బోర్డు వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే పత్రికలో వచ్చిన తక్షణమే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆఫీస్ ముందు బాగాన సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయడం ప్రజలు సంబంధిత అధికారులను అభినందిస్తున్నారు చిట్వేలి సమాజ సేవకులు స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యల పట్ల నిరంతరం వార్తలు ప్రచురిస్తూ వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపడంలో ముందంజలో ఉందని ప్రత్యేకంగా సూర్య దినపత్రికకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఆంజనేయ స్వామికి 101 టెంకాయలు కొట్టిన వైకాపా నాయకులు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజవర్గ వైకాపా ఇంచార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి75 జన్మదిన వేడుకలు పులివెందుల పట్టణంలో వైయస్సార్సీపి అభిమానులు శుక్రవారం ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని జెండా మాను వీధికి చెందిన తొండూరు మస్తాన్ బాబుఆధ్వర్యంలోబొగ్గుడుపల్లిరోడ్డు లోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు.అనంతరం ఆంజనేయ స్వామి గుడిలో 101 టెంకాయలు కొట్టి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జివైెస్‌భాస్కర్‌రెడ్డికిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ భాస్కర్ రెడ్డి ఆరోగ్యం బాగా ఉండాలని ఆయనకు తొందరగా బెయిలు రావాలని వారు ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని వారు దేవునికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, హరీష్, ఉదయ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు,

# గ్రూప్ 2 పరీక్షల బందోబస్తు : డిఎస్పీ ప్రసాద రెడ్డి



**మదనపల్లి క్రైం మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంలో ఆదివారం జరగనున్న గ్రూప్ టూ పరీక్షలకు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి బందోబస్తు ఏర్పాటు చేశామని డిఎస్పి ప్రసాద్ రెడ్డి తెలిపారు. పరీక్షలు జరుగు కళాశాలలు, పరిసర ప్రాంతాలలోజిరాక్స్‌సెంటర్లను పూర్తిగా మూసి వేయాలని.పరీక్షా కేంద్రాల వద్ద ఎవరు గుంపులుగా ఉండరాదన్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ వంటివి లోపలికి తీసుకొని వెళ్లరాదని ఆయన సూచించారు. అభ్యర్థులు ప్రతి ఒక్కరూ కూడా ఏపీపీఎస్సీ నిబంధనలప్రకారం పరీక్షలు రాసి విజయం సాధించాలని డిఎస్పీ సూచించారు

# కొబ్బరి చెట్టుపై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** కొబ్బరి కాయల కోసం చెట్టు ఎక్కిన ఓ యువకుడు ప్రమాద వశాత్తు చెట్టుపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం ఉదయం నిమ్మనపల్లి మండలంలో వెలుగు చూసిన ఘటనకు సంబందించి పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని అగ్రహారంకు చెందిన కే.హరీష్ (32) గ్రామానికి చెందిన ఓ రైతుకొబ్బరి తోటలో కాయలు కోయడానికి గురువారం వెళ్ళాడు. సహచరులతో కలసి చెట్టెక్కి కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు సాయంత్రం కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాధితున్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించారు. కాళ్లు నడుము విరగడంతో అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు అక్కడ నుంచి తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు.

# ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్ధిక సహాయం

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం చిన్నఓరుంపాడు గ్రామంలో దివగపల్లి నందు కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న రేకలకుంట రమణయ్య కి 25000/- ఆర్థిక సహాయం అందజేసిన టిడిపి యువ నాయకుడు, లిముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రుపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డిలి. ఈ కార్యక్రమంలో చిన్నఓరుంపాడు సర్పంచ్ తనయుడు గద్దె పెంచలయ్య, అయ్య లరాజు పల్లి యువ నాయకులు చింతు రాజారెడ్డి, వంకన శివారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రేకులకుంట నరసింహ నారపరెడ్డి రాజ రెడ్డి బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్క వారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ తిరుపాల్ కృష్ణయ్య నారాయణ శ్రీనివాసులు తౌసీఫ్ హారీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలి




## – ఆప్ మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ సయీద్ రహీం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదన పల్లి నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఆమ్ ఆద్మీ పార్టీ మదనపల్లి నియోజకవర్గం కన్వీనర్ సయీద్ రహీం విజ్ఞప్తి చేశారు.శుక్రవారం అపార్టీ నాయకులతో కలిసి ఆప్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సయీద్ రహీం మాట్లాడుతూ పట్టణంలోని బెంగళూరు,కదిరి, చిత్తూరు,తిరుపతి రోడ్డులలో చాలా వరకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారని అవి సన్నగా ఉండడం, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని చాలామంది ప్రాణాలు కోల్పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం నిబంధనలను మేరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అధికార బిజెపి అక్రమాలకు పాల్పడిందన్నారు.ఎనిమిది మంది ఆప్ కార్పొరేటర్ల ఎన్నికను రిటర్నింగ్ అధికారులు రద్దు చేయడంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఆప్ పార్టీ అభ్యర్థిని మేయరుగా సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందన్నారు.ఈ తీర్పు బిజెపికి చెంపపెట్టు అన్నారు.త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా మరిన్ని అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ అమరనాథ్ మాట్లాడుతూ మదనపల్లి పట్టణం సమస్యల వలయంలో చిక్కుకున్నదన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య అధికమైపోయిందన్నారు.ట్రాఫిక్‌సిగ్నల్‌లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు,ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా ఇంఛార్జ్ కె.సరళ,బాలాజీ, మురళీ కృష్ణ,రెడ్డినాయక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డిని ఎన్నికల్లో గెలిపించాలి

## భూపేష్ తల్లి సర్వ సత్తమ్మ



భవిష్యత్తుకు గ్యారెంటీలో ఇంటింటికి తిరుగుతున్న సరస్వతమ్మ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం పొన్నంపల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బ రామిరెడ్డి నీ రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని తల్లి సరస్వతమ్మ కోరారు.ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పాపిరెడ్డి, కొండయ్య యాదవ్, సూర్య పెద్దిరాజు, సుహాసిని,గురు శైలజ, లీలావతి, హేమ లత,లక్ష్మి, అనసూయ,సుజాతరమాదేవి, జ్యోతి, సుబ్బరత్నం, సరోజమ్మ,మారెన్న,ఆంజనేయులు, దస్తగిరి,నాగేష్, మునిరెడ్డి,గురువయ్య,మహేష్,రాజ, మహ దేవుడు, బాలగంగరాజు, స్వామి దాస్,ఓబులేసు, ప్రభాకర్, ఇసాక్,ఆదాం,బాల వెంక టేష్,మునిశేఖర్, రాజరెడ్డిరామకృష్ణ, నాగన్న, సుబ్బ రాయుడు, అంకాల్, కొండయ్య,వెంకటకృష్ణ, సుద ర్శన్‌రెడ్డి, గాబ్రియల్,తెలుగుదేశంనాయకులు, కార్య కర్తలు, దేవగుడికుటుంబఅభిమానులు, పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో ఇబ్బంది పడుతున్న రైతులు

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గంలో గత పది రోజులుగా కరెంటు కోత ప్రారంభమైంది. రైతులు బాగుపడాలని కరెంటు సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏకధాటిగా 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ తెలిపినది. అయితే అందుకు విరుద్ధంగా కరెంటు సరఫరా అవుతున్నదిగత రెండు నెలలుగా తొమ్మిది గంటలకు బదుల ఏడు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. సమయము సందర్భము లేకుండా వారి ఇష్టానుసారం రాత్రి 12 నుంచి ఉదయం 7:30 వరకు మరొక వారంలో 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సరఫరా చేస్తున్నారు మధ్య మధ్యలో విద్యుత్ తంత్రాయం కల్పిస్తున్నారు. నాణ్యతలేని కరెంటును సరఫరా చేస్తున్నందున బోరు మోటర్లు కాలిపోయే ప్రమాదం ఉంది . ఈ సంవత్సరం జూన్ నుండి నవంబర్ వరకు వర్షాలు సరిగా పడనందున ప్రాజెక్టులు చెక్ డాములు చెరువులు కుంటలు బావులు కాలవలు నిండ లేదు. రైతులందరూ బోర్ల ఆధారంగా వ్యవసాయం చేస్తున్నారు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో పాడి పశువులు ఉన్నాయి వాటి పోషణకై పశుగ్రాసాన్ని పెంచుతున్నారు. రైతులు తమకుఉన్న భూమి విస్తీర్ణంలో వరి టమోటా మిరప పశుగ్రాసాన్ని వేసుకున్నారు. కరెంటు సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల వేసిన పంటలు చేతికొచ్చే సూచనలు కనపడడం లేదు పీలేరు నియోజకవర్గం లోని ఆరు మండలాలలో సుమారు 70000 ఎకరాలలో వివిధ రకాల పంటలు వేసుకున్నారు. శివరాత్రి రాకమునుపే ఎండలు ప్రారంభమయ్యాయి. పీలేరు విద్యుత్ శాఖ అధికారిని వివరణ కోరగా కలికిరి కడప సబ్‌స్టేషన్ వారు మనకు సరఫరా చేస్తున్న దానినిబట్టి మేము విద్యుత్ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.



# ఆటో,తోపుడుబండ్లపై రోజువారి గేటు రుసుము ఎత్తివేయాలి

## మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రంసమర్పించిన– ఏ.ఐ.టి.యు.సి.నాయకులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఆటో తోపుడుబండ్లపై రోజువారి గేటు రుసుము ఎత్తివేయాలని మైదుకూరు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించిన ఏ.ఐ.టి.యు.సి.,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక మైదుకూరు మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపల్ మేనేజర్ గారికి ఏఐటియుసి నాయకులు ఆటో మరియు తోపుడుబండ్ల మీద రోజు వారి గేటు రుసుము వసూలు చేయడాన్ని నిలుపుదల చేయాలని వారు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యదర్శి పి.శ్రీరాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. భాస్కర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక మైదుకూరులో మాత్రమే ఈ విధమైన రుసుము వసూలు చేయడం దుర్మార్గకరమని వారన్నారు. గతంలో కూడా ఎన్నో పర్యాయాలు పోరాట ఫలితంగా గేటు రుసుమును తాత్కాలికంగా నిలుపుదల చేశారు.కావున ఇకనైనా ఈ విధమైన రుసుమును వసూలు చేయడం నిలుపుదల చేయాలని వారు కోరారు. రేపు జరగబోవు వేలం



పాటనందు ఆటోలు తోపుడుబండ్లకు గేటు రుసుమును మినహాయింపు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి.కే.ఎం.యు. నాయకులు ఎస్.షావలి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.పీరయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ తోపుడుబండ్ల యూనియన్ నాయకులు ఖాదర్,మాబు హుస్సేన్, ముల్లా, రెడ్డి బాబు, ప్రసాద్, కిట్టయ్య, రవి, రాఘవ, పాల్గొన్నారు.

# రైతన్నలపై దాడి - దేశంపై దాడే... రైతాంగ వ్యవసాయ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

– ఢిల్లీ ఉద్యమంపై బిజెపి ప్రభుత్వ దమన కాండను నశించాలి...

– రైతంగం పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుషత్వం రైతుల పట్ల కర్కాశంగా వివరించిన విధానాన్ని నిరసిస్తూ



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పూలే విగ్రహం దగ్గర శుక్రవారం నిరసన తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం బద్వేల్ పట్టణ నాయకులు ముడియం చిన్ని మాట్లాడుతూ... ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా గతంలో రైతులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని అందుకు నిరసనగా రెండో విడత ఢిల్లీ రైతాంగం శాంతియుతంగా ఢిల్లీకి పోతుంటే బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల కాల్పులు జరిపి పోలీసులు చేత దాడి చేయించి రైతు శుసుఖరుణ్ సింగ్ ను కేంద్ర ప్రభుత్వం బలి తీసుకున్నారు రైతు ఉద్యమ పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నటువంటి తీరును తీవ్రంగా ఖండించారు గత రైతుకు ఉద్యమ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా రైతులు పండించే అన్ని పంటలకు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని పంట రుణాలను మాఫీ చేసి ఆత్మహత్యలనుంచి రైతన్న కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పార్లమెంట్లో పెట్టిన విద్యుత్ బిల్లు 2020 ఉపసంహరించుకోవాలని గత రైతు ఉద్యమ సందర్భంగా మరణించిన అమరవీరుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని రైతు ఉద్యమంలో రైతు నాయకుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు తెలిపారు రైతంగం ఢిల్లీకి వచ్చి శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనలు పై పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో 24 సంవత్సరాల కరణ్ సింగ్ అనే రైతు ఉద్యమ కారుడు తీవ్రమైన గాయాలపాలై మృతి చెందాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు రైతు ఉద్యమం పట్ల బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరికి ఇది నిదర్శమని యువరైతు మృతికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టి అన్నదాతలను ఆత్మహత్యలు చేసుకునే విధంగా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు దాసోహం అయిందని వారు తెలిపారు ఢిల్లీ రైతాంగ ఉద్యమాన్ని చర్చలు జరిపి రైతంగం ఆందోళనను విరమించే విధంగా కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకురాల్లో మోక్షమ్మ బాలమ్మ నాగమ్మ మస్తాన్ బి నాయకులు జి నాగార్జున ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆంజనేయులు రాజగోపాల్ రమణారెడ్డి గంప సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరి చాంద్ బాషాను పరామర్శించిన రెడ్యం సోదరులు



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, ఖాజీపేట పంచాయతీ బీచువారి పల్లె గ్రామానికి చెందిన ఉదయగిరి చాంద్ బాషా ఇటీవల కబ్బడీ ఆడుతూ కిందపడి కాలికి గాయమైంది. కడప నగరం లోని సన్ రైజ్ ఆసుపత్రి లో చికిత్స పొంది స్వగ్రామం బీచు వారి పల్లె కు రావడం జరిగింది. ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, చింతకుంట బాషా లు శుక్రవారం వేకువ జామున రెడ్యం సోదరులు పరామర్శించి, జరిగిన సంఘటన ను అడిగి తెలుసుకున్నారు. చాంద్ బాషా త్వరతగతిన కోలుకోవాలని రెడ్యంసోదరులు ఆకాంక్షించారు.

# కళాకారుల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై వీధినాటక రూపంలో అవగాహన



**మైదుకూరు మేజర్న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు నందు ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కళాకారుల ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై వీధినాటక రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ గురించి తెలియజేస్తూ హెచ్.ఐ.వి. కేవలం 4 రకాలుగా వస్తుందని 1. సురక్షతం కానీ లైంగిక సంబంధాల ద్వారా,2. కలుషిత సూదులు, సిరంజీల ద్వారా,3. కలుషిత రక్త మార్పిడి ద్వారా,4. హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని చెప్పారు. అలాగే హెచ్ .ఐ.వి. వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు , హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. యువతకు హెచ్.ఐ.వి గురించి అవగాహన లేకపోవడం సామాజిక మాధ్యమాలు, చెడు సహవాసాల కాా ణంగా హెచ్.ఐ.వి కి ఎలా గురి అవుతుంటారో, వీధి నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. 1097 టోల్ ఫ్రీ కి కాల్ చేసిహెచ్.ఐ.విపైసందేహాలు నివృత్తి చేసుకోవచ్చుని, హెచ్.ఐ.వి సోకిన వ్యక్తిని వివక్షకు గురిచేయ రాదని, హెచ్.ఐ.వి 2017 యాక్ట్ గురించి వీధి నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లు అవగాహన కలిగించారు. హెచ్.ఐ.వి హెచ్.ఐ.వి సోకిన ప్రతి వ్యక్తికి ఏ.ఆర్.టి సెంటరులో ఉచితంగా మందులు ఇస్తారని వాటి ద్వారా వారియొక్క జీవిత కాలాన్ని పొడిగించుకునే వీలుందని, వీధి నాటక రూపంలో జయ శంకర్ కళాబృందం వారు తెలియజేశారు. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ప్రాజెక్ట్ మేనేజర్ పి. నరేష్ కుమార్,సిబ్బంది ప్రతిమ, మాబుచాన్ రామసుబ్బమ్మ, సుజాత, లక్ష్మీ నారాయనమ్మ, చైల్డ్ ఫండ్ ఇండియా సూపర్వైజార్దర్బార్,ఐఇసి మెటెరి యల్స్ద్వారాఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ ఐ.వి./ఎయిడ్స్ పైన అవగాహన కలిగి ఎయిడ్స్ నియంత్రణకు అందరూ పాటు పడాలని అలాగే నిశబ్దాన్ని వీడి హెచ్.ఐ. వి./ఎయిడ్స్ గురించి చర్చించుకోవలసిన అవసరం ఉందన్నారు.పాటలు నాటిక నృత్యం ద్వారా అర్థము అయ్యే రీతిలో అవగాహన కల్పిస్తున్న కళజాతర బృందాన్నిఅభినందించారు. కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్స్ గంగాధర్, బాషా పాల్గొనడం జరిగింది.కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్కోఆర్డినేటర్శ్రీ అయ్యవారి రెడ్డి, యన్.ఎస్.ఎస్. అధికారి డాక్టర్ పివి. కృష్ణారెడ్డి, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నరసింహ రావు ఇతర అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వైసీపీలో కొనసాగే యోచన లేకుంటే పార్టీకి, పదవికి రాజీనామా చేయాలి

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** వైసీపీలో కొనసాగే యోచన లేకుంటే పార్టీకి, పదవికి రాజీనామా చేయాలని 3వ వార్డు కౌన్సిలర్, ఆమె, భర్త కు తెలిపానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన 7వ వార్డులో ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ 3వ వార్డు నుండి 2014లో వైసీపీ తరపున గెలిచిన కౌన్సిలర్ జంబాపురం రామాంజనేయ రెడ్డి ఆ సమయంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని, తిరిగి తన వద్దకు కుటుంబ సమేతంగా వచ్చి టికెట్ కోరి క్షమాపణ చెబితే, తిరిగి ఆయన భార్యకు కౌన్సిలర్ టికెట్ ఇచ్చి పార్టీ తరపున గెలిపించామని, ఆ తరువాత వారు పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుండటంతో పాటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని వివరించారు. ఈ క్రమంలోనే వారికి వైసీపీ లో కొనసాగే యోచన లేకుంటే పార్టీకి, పదవికి రాజీనామా చేయాలని గట్టిగా చెప్పానని తెలిపారు. దీనిని పలు పత్రికలు, ఛానల్లు తప్పుగా చూపడం సరికాదన్నారు. పత్రికలు ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషిచేయాలేకానీ అసత్యాలు ప్రచారం చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్ గుర్రం లావణ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి యువ నాయకులు షేక్ సైదు పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి వీర విధేయుడు,తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్ సైదు జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బరీ,సీనియర్ నాయకులు నాగూర్ వలిల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపి,సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ సైదు చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందాడన్నారు.తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసేవారికిమంచిభవిష్యత్తుఉంటుందన్నారు.అనునిత్యం టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్న సైదు ఆ భగవంతుడి ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రసాద్,ఇంతియాజ్, నాసిర్,షబ్బీర్,అక్రం,పండు,జావిద్ మరియు సైదు మిత్రబృందం పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీనివాస హాల్ రోడ్డు సమీపంలో ఉన్న అందులఆశ్రమంలో శుక్రవారం వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పులివెందుల బలిజ సంఘం ఉపాధ్యక్షుడు తోటం శెట్టి హరికుమార్ రాయల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్, ఏపీ పౌరసరఫరల శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, పురపాలక వైస్ చైర్మన్ హాఫీజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అందరితో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేసి అందులకు పంచి పెట్టారు, అనంతరం అలాగే అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటంశెట్టి హరి కుమార్ మాట్లాడుతూ వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలు సేవ కార్యక్రమాలుచేయడంజరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు అందులో ఆశ్రమంలోఅన్నదానంఏర్పాటుచేయడంజరిగిందనితెలిపారు. వైయస్సార్ సిపి నాయకులు కో ఆప్షన్ చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎస్పిజి2 చర్చిలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రత్యేక ప్రార్థనలు

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులోని ఎస్పిజి 2 చర్చిలో శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 7వ వార్డుకు విచ్చేసిన ఆయన అక్కడ వున్న ఎస్.పి.జి 2 చర్చిలో కౌన్సిలర్ గుర్రం లావణ్య, వైసీపీ నాయకులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ ఆశీర్వాదాలు స్వీకరించారు.



# మందకృష్ణ మాదిగ తిరుపతి పర్యటనను విజయవంతం చేద్దాం

- ఎంఎస్పీ జాతీయ నాయకులు ఎస్.నరేంద్ర బాబు,వై.రవి పిలుపు




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న దక్షణ భారతదేశ పర్యటనలో భాగంగా ఈనెల 27 (మంగళవారం) తిరుపతి,బాబూ జగజీవన్ రామ్ భవన్ నందు జరుగనున్న ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలనీ ఎంఎస్పీ జాతీయ నాయకులు ఎస్.నరేంద్ర బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవిమాదిగలు ఉద్యమ శ్రేణులకు పిలుపనిచ్చారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఎస్.రెడ్డి శేఖర్ అధ్యక్షతన జరిగిన పాత్రికేయులు సమావేశంలో స్థానిక ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులతో కలిసి ఎస్.నరేంద్రబాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వై.రవి మాదిగలు వేర్వేరుగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు సంబందించి ఈనెల 6,7,8 తేదీలలో సుప్రీంకోర్ట్ నందు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేత్రత్వంలోని ఏడుగురు జడ్జిల బృందం విచారణ జరిపిందని,ఈ విచారణ సందర్భంగా వర్గీకరణ జరగాలని కేంద్ర ప్రభుత్వం తరపున ఆటార్ని జనరల్,సోలిసిరేటర్ జనరల్ లు బలంగా వాదనలు వినిపించి మోడీ మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.అంతే కాకుండా,మాదిగ,ఉపకులాల పేదరిక నిర్మూలన కోసం ప్రత్యేక పథకాల రూపకల్పనకై క్యాబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో అన్ని విభాగల సెక్రటరీలు మందకృష్ణ మాదిగతో ప్రత్యేక సమావేశాలు పెట్టి సలహాలు తీసుకోవడం మాదిగల పట్ల మోడీ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. అతిత్వరలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్ట్ తీర్పు వస్తుందనే ఆశాభావం మొత్తం మాదిగ,ఉపకులాలతోపాటు దేశంలో 74 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్స్ అందని 1150 ఎస్సీ కులాల ప్రజలకు ఉందని తెలిపారు.అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ కు మద్దతు తెలుపుతూ మాదిగలకు అండగా ఉరవకొండ,నందికొట్కూరు,కర్నూలు సభల్లో చంద్రబాబు మాట్లాడడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు వై.రవి,ఎంఎస్పి నియోజకవర్గ కో-ఇంచార్జి మనోహర్,ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి శేఖర్,ఎంఎస్ఎఫ్ నాయకులు కొండప్ప,రాయపేట రమణ,సుధాకర్,ఎమ్మార్పిఎస్ నాయకులు గంగాధర్,కుమార్,గోపాల్,ఎంఎస్పీ నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా దుడ్డు రామకృష్ణ మాదిగ నియామకం

**పీలేరు మేజర్‌న్యూస్ :** మహా జననేత ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్యం లో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఉద్యమంలో గ్రామ,మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించి ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ గాను , మరియు ఇంచార్జి గాను సమర్ధవతమంగా నీతి గా నిజాయితీ గా చిత్తశుద్ధితో ఎం ఆర్ పి ఎస్ ఉద్యమంలో సేవలు అందించినందుకు గాను ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ దుడ్డు రామకృష్ణ మాదిగ ను ఎం ఆర్ పి ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి గా ప్రకటించడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని కె.వి పల్లి మండలంలో మారుమూల గ్రామమైన తువ్వలపల్లి గ్రామం కు చెందిన దుడ్డు రామకృష్ణ అత్యంత పేదరికం నుండి ఉన్నత విద్యను అభ్యసించి, డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా సేవలు ఉంటూ ఎమ్ ఆర్ పి ఎస్ ఉద్యమానికి ఆకర్షితుడై తన లెక్చరర్ (అధ్యాపక) వృత్తి మానుకొని మంద కృష్ణ మాది గారి ఆదేశాల మేరకు ఎం ఆర్ పి ఎస్ ఉద్యమంలో క్రియాశాలకంగా పని చేస్తూ ఈ స్థాయికి చేరుకోవడం



అభినందనీయంఈ సందర్భంగా దుడ్డు రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నా మీద నమ్మకం ఉంచి ఎం ఆర్ పి ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఎన్నుకోవడం మరింత బాధ్యత ను పెంచుతూ జాతి కోసం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నూతన నాయకత్వాన్ని మరింత ముందుకు తీసుకెలుతూ నీతి నిజాయితీ చిత్తశుద్ధిగా మరింత బాధ్యతగా పనిచేస్తానని‌నాకుఇంతటి బాధ్యత అప్పగించినందుకు మంద కృష్ణ మాదిగకి , నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ కు , ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పోగు సురేష్ మాదిగ కు, ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై కె విశ్వనాథ్ మాదిగ కు, ఎం ఎస్ పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర మాదిగ కు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా దుడ్డు రామకృష్ణకు ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగల్ల శ్రీనివాసులు,పీలేరు నియోజక వర్గం ఎం ఎస్ పి ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్చార్జ్ ముల్లంగి రెడ్డప్ప, ఎం ఆర్ పి ఎస్ యువసేన అధ్యక్షులు ముస్తూరి విశ్వనాథ, కె.వి పల్లి మండలం ఎం ఎస్ పి కన్వీనర్ దొడ్డి వెంకటా చలపతి, నాయకులు విజయభాస్కర్, శ్రీరాములు, వీరాంజనేయులు,ఎం ఆర్ పి ఎస్ పీలేరు మండలం అధ్యక్షులుచరణ్‌కుమార్, విహెచ్‌పి ఎస్ నాయకులు భాస్కర, అన్నవరం, రాజశేఖర్ మదన తదితరులు ఆయనకు కంగ్రాట్యులేషన్స్ తెలియజేశారు.

# అన్నదాతలతో చెలగాటమాడుతున్న బీజేపీని గద్దెదించుదాం

- శుభకరన్ సింగ్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి - కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులపైనా విరుచుకుపడి ప్రాణాలు తీస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణప్ప,సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు హరినాథ్ శర్మ ఆరోపించారు.హర్యానా పోలీసులు యువ రైతును ప్లాస్టిక్ బుల్లెట్లతో కాల్చి చంపడాన్ని ఖండిస్తూ రైతుల ఆందోళనకు సంఘీభావంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లి నీరుగట్టువారిపల్లి టమోటా మార్కెట్ యార్డు వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిల్లీ హర్యానా సరిహద్దుల్లో సమస్యలపై ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు పాశవికంగా జరిపిన దాడిలో రైతు శుబ్ కరణ్ సింగ్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు,కార్మిక,రైతు ఉద్యమాల పట్ల ప్రదాణి మోడీ వైఖరి మారకపోతే గుణపాఠం తప్పదని,తక్షణమే రైతులను చర్చలకు ఆహ్వానించి




సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని,రైతులందరికీ రుణమాఫీ చేయాలనే ప్రధాన డిమాండ్లతో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు దుర్మార్గపు పద్దతిలో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.రైతు అనుకూల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరిన రైతుల ఉసురు తీస్తోందని విమర్శించారు.మృతి చెందిన రైతు శుబ్ కరణ్ సింగ్ కుటుం బాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక,వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో కార్మికవర్గం,రైతాంగం ఓడించాలని కోరారు.ఈ ఏఐటీయూసీ నియోజ కవర్గ అద్యక్షులు రెడ్డప్ప,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్,మస్తాన్,గోపాల్,సిఐటియు పట్టణ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, నారాయణబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్, అయూబ్, నరసింహులు, కుమార్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటానికి మద్దతుగా నిరసన కార్యక్రమం

## పోలీసుల కాల్పుల్లో మరణించిన రైతుకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని అంబేద్కర్ సర్కిల్ యందు శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ పోరాటానికి దేశవ్యాప్తంగా జరుగుతుంది ఈ సందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో రైతులు వ్యవసాయ కార్మిక చట్టాలను పదిలంగా ఉంచాలని గత సంవత్సరం చేసిన ఉద్యమము విజయం అయినదని ఆ ఉద్యమాన్ని బీజేపీ ప్రభుత్వం ఆ ఉద్యమానికి బిజెపి ప్రభుత్వం దిగివచ్చి మీ హక్కులన్నీంటికి బిజెపి ప్రభుత్వం మద్దతు ఇస్తుందని సమ్మె విరమింపచేయాలని కోరగా మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, పెట్టిన కేసులు ఎత్తివేయాలని కనీస మద్దతు ధర కల్పించాలని ఆ రోజు ఆ డిమాండ్లు జరిగాయని ఆ డిమాండ్లను ఇప్పుడు వెంటనే అమలు చేయాలని కోరేదానికి హర్యానా పంజాబ్ నుంచి ఢిల్లీ నడిబొడ్డుకు రైతులు రాబోతుంటే ఢిల్లీ గ్రామ చివరిలోనే బాష్పవాయువలుతోలాఠీలతోముళ్ళకంచెలతో తుపాకీ తూటాలతో భయభ్రాంతులను పెట్టి కాల్చడం జరిగింది. ఈ కాల్పుల్లో ఇరవై ఒక్క సంవత్సరం సంబంధించినటువంటి యువ రైతు ఆ బుల్లెట్టు కు తగిలి కాల్పుల్లో చనిపోయాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈఘటన చూసి బరాయించలేక 70 ఏళ్ల రైతు ఆపోరాట ఉద్యమంలోనే ఆయన చనిపోయాడనివారుఆవిధంగాచేశారుఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాలకు ఇలాంటి వాళ్లు వత్తాసు పలుకుతా ఉంటే ఇక జీవితాలు ఎక్కడ కూడా బాగుపవుఅనీవారుహెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రవి బీబి శ్రీనివాసులు రామకృష్ణ భాష ముత్యాల చెన్నయ్య ప్రకాశం షరీఫ్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** ఓబులవారిపల్లి మండలం చిన్నఓరుంపాడు గ్రామంలో దిగవపల్లి నందు కిడ్నీ వ్యాధి అనారోగ్యంతో బాధపడుతున్న రేకలకుంట రమణయ్యకి 25000 వేల ఆర్థిక సహాయాన్ని తెలుగు దేశం పార్టీ యువ నాయకులు, ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కారుపానందరెడ్డితనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో చిన్నఓరుంపాడు సర్పంచ్ తనయుడు గద్దె పెంచలయ్య, అయ్య లరాజు పల్లి యువ నాయకులు చింతు రాజారెడ్డి, వంకన శివారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రేకులకుంట నరసింహా నారపరెడ్డి రాజ రెడ్డి బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్క వారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ తిరుపాల్ కృష్ణయ్య నారాయణ శ్రీనివాసులు తౌసీఫ్ హారీ పాల్గొన్నారు.



# లింగాల లో వైయస్సార్ ఆసరా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా చెక్కు పంపిణీ







**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలో శుక్రవారం జరిగిన వైయస్సార్ ఆసరా లింగాల గ్రామంలో నాలుగో విడత సంబరాలు ఒక పెద్ద పండుగల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, లింగాల మండల ఇన్చార్జ్ వైయస్ అభిషేక్ రెడ్డి,మరియు పాడ వోఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు. ముందుగా దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల ముందు మన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు గత ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ అమలు చేస్తూ మహిళ పక్షపాతిగా నిలుస్తున్నారు డ్వాక్రా మహిళలకు ఒకపక్క సున్నా వడ్డీకి రుణాలు అందించడంతోపాటు రుణమాఫీ చేసి చూపారన్నారు.2019 నాటికి డ్వాక్రా మహిళలకు ఎంత అప్పు ఉంటుందో అంత అప్పును నాలుగు విడతలుగా చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అదే హామీ ప్రకారము మూడు విడతలు గా అక్క చెల్లెమ్మల అకౌంట్లో వేశారని ఇది చివరి విడతగా నాలుగో విడత 4 కోట్ల 38 లక్షల 6, వేల 6 వందల 64 రూపాయలు నేరుగా మన అక్క చెల్లెమ్మ అకౌంట్లో ఇవాళ రేపు వేస్తున్నారనిఆయన అన్నారు.హామీ ఇచ్చిన విధంగానే రాష్ట్రవ్యాప్తంగా 200700 కోట్ల రూపాయలు అప్పులు ఉన్నాయి క్రమంగా ఒక్కో ఏడాదికి 6500 కోట్ల రూపాయలు కడుతున్నాడని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు నాలుగో విడత చివర విడత రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 80 లక్షల మందికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 6,500 కోట్ల చెల్లిస్తామన్నారులింగాల మండలానికి సంబంధించి దాదాపు 5,000 మంది డాక్రా మహిళలకు 7 కోట్ల 50 లక్షల రూపాయలు చెల్లిస్తున్నారన్నారు. 2019లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏదైతే మీకు మాట ఇచ్చారు ఆ మాటని ఇవాల్టితో నాలుగో విడత చెల్లించి ఆ మాటను ఒక వైయస్సార్ ఆసరానే కాకుండా అమ్మ ఒడి కావచ్చు వైయస్సార్ చేయూత కావచ్చు నెలనెలా ఇచ్చే పెన్షన్ కావచ్చుగత ప్రభుత్వంలో 2019 జనవరి మాసంలో రాష్ట్రవ్యాప్తంగా 1000 రూపాయలు పెన్షన్ వచ్చేది ఇవాళ 39 లక్షల మందికి ఇవాళజనవరి 2024లో 66 లక్షల మందికి నెలకు 3000 రూపాయలు పెన్షన్ వస్తుంది అని అది కూడా మార్చిలేషన్స్ పద్ధతిలో పెంచల్ వస్తుంది అని ఈ విషయాన్ని అందరూ గమనించాలన్నారు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నాడు నేడు కింద బడులు గతం కంటే మెరుగు పడ్డాయని తెలియజేశారు. గత ప్రభుత్వంలో మధ్యాహ్న భోజనం ఎలా ఉండేవి ఇప్పుడు ఎలా ఉందో ఒకసారి గమనించాలని అన్నారు. ఇప్పుడు ఉన్న మన స్కూల్లో ఇంగ్లీష్ మీడియం లో ఎలా ఉందో చూడాలన్నారు. ఒకపక్క ఇంగ్లీష్ లో ఉంటే మరో పక్క తెలుగులో బైబిల్ టెస్ట్ బుక్ ఇస్తున్నామన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ బడిలో చదివే పిల్లలు మన పల్లెలో కాదు ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నారు అన్నారు.ఆ విధంగా విద్య వ్యవస్థను తీర్చిదిద్దుతు న్నారని ఇలా ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు. గత ప్రభుత్వంలో మనం పులివెందుల నుండి అనంతపురం వరకు పాదయాత్ర చేసి అనంతపురం నడిబొడ్డున కలెక్టరేట్లో ధర్నా చేసిన ఫలితం లేదని ఇప్పుడు మనజగన్ మోహన్ రెడ్డి హయాంలో త్రాగునీటికి సాగునీటికి ఏ లోటు లేకుండా చేస్తున్నామన్నారు. చిత్రావతి ఒక నిండుకుండలా ఉందన్నారు.డ్యాం నుంచికుడికాలువకులింగాలమండలం సింహాద్రి పురం మండలం త్రాగునీటికి సాగునీటికి లోటు లేకుండా ఉందని కాలవలకు నీళ్లు వదలడంద్వారా రైతులు పంటలు సస్యశ్యామలంగా పండించు కోగలుగుతున్నారంటే అది వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులు వల్లే కదా అని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. ఆయన చెప్పిన హామీలన్నీ 98% నెరవేర్చారని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇప్పుడు మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో లింగాల అధికారులు,లింగాలమండలనాయకులు, కార్య కర్తలు,డాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బుడ్డాయపల్లి వాసి నరసింహ రెడ్డికి రాష్టప్రతి ద్వారా మెడల్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** 2024 గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా దేశ భద్రతను పరిరక్షించడంలో చేసిన సేవలకు గాను చెన్నూరు మండలంలోని బుడ్డాయిపల్లెకు చెందిన టి.ఎం. నరసింహా రెడ్డికి కమాండెంట్ బిఎస్ఎఫ్‌కు భారత రాష్ట్రపతి దావ్‌రా ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌ను ప్రదానం చేసినట్లు తెలిపారు.ఈయన ఎస్వి విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పొందిన తర్వాత డైరెక్ట్ ఎంట్రీ గెజిటెడ్ ఆఫీసర్‌గా 1993లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో చేరి రెగ్యులర్ పదోన్నతులు పొందారు. ప్రస్తుతం సెంటర్ ఫర్ ఎలక్ట్రానిక్,డిజిటల్ కమ్యూనికేషన్ విభాగంలో బెంగళూరులో కమాండెంట్ (శిక్షణ)గా పనిచేస్తున్నారు. నరసింహ రెడ్డి జమ్మూ కాశ్మీర్ మిలిటెన్సీ,ఈశాన్య తిరుగు బాటు, ఒడిషాలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలతో పాటు అనేక ఇతర అం తర్గత భద్రతా విధులతో పాటు ఇండో-బంగ్లాదేశ్, ఇండో-పాక్ సరిహద్దుల్లోని దేశంలోని అన్ని ప్రాంతాలలో పనిచేశారు.ఈయన ఎలైట్ నేషనల్ సెక్యూరిటీ గార్డ్‌లో స్క్వాడ్రన్ కమాండర్‌గా కూడా పనిచేశారు .అదనంగా బిఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయంలో కమాండెంట్ ఆర్డినెన్స్‌గా పనిచేశారు.ఈయన సేవలనుబిఎస్ఎఫ్‌డిజి,భారతప్రభుత్వంవిస్తృతంగా గుర్తించి ప్రశంసించింది. ఈయన ఒక సాధారణమైనా వ్యవసాయ కుటుంబం నుండి ఇంతటి స్థాయికి రావడానికి తనకు మెడల్ రావడానికి తల్లిదండ్రులే తన విజయాలు కారణమని తెలిపారు.రాష్ట్రపతి డాద్రా అవార్డు అందుకుని తన గ్రామానికే కాకుండా చెన్నూరు మండలం వైఎస్ఆర్ జిల్లాకు పేరు తీసుకువచ్చారు.

# అజ్ఞానపు చీకట్లనూ తరిమి వేసిన సద్గే బాబా..



**కడప మేజర్‌న్యూస్ :** సమాజంలో పీడిత వర్గాలలో అజ్ఞానపు చీకట్లను సంత్ గాడ్గే బాబా మహారాజ్ తరిమి వేశారని కడప రజక ఎంప్లాయిస్ ప్రొఫెసనల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాలేపాటి ఎల్లప్ప అన్నారు. శుక్రవారం కడప నగరంలోని నాగరాజు పేట రఘు స్టూడియో కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా మహారాజ్ 148వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా మహారాజ్ స్వచ్ఛభారత్ పితామహుడుగా, ప్రముఖ వాగేయ కారుడిగా, సంఘసేవకుడిగా అనేక ప్రజాసేవలో చేసి 141 పాఠశాలలు స్థాపించి పీడిత వర్గాల్లో అజ్ఞానపు చీకట్లను తరిమివేసి నూతన చైతన్యాన్ని వెలిగించేందుకు జ్యోతిల పని చేసిన దార్శనికుడు అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు సబ్బునరసయ్య, సివి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చెన్నూరు శ్రీనివాసులు, ట్రెజరర్ జయరాముడు, సి.వి సురేంద్ర, కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు..

# సిసి రోడ్లును పరిశీలించిన పంజం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలం అనంత రాజుపేట గ్రామంలో పార్లమెంటు సభ్యులు ప్యానల్ స్పీకర్ పి విమిథున్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, సీఎం ముఖ్య సలహాదారులు రక్కాసి ధనుంజయ రెడ్డి సహకారంతో దాదాపు 30 లక్షలు సీసీ రోడ్డుల నిర్మాణ పనులను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పరిశీలించారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం ఎంపిటిసి మల్లికార్జున రంగారెడ్డిశ్రీధర్ మణి ధనియాల మణి బి రాజా వైఎస్ఆర్సిపి నాయకులు పాలెం కోట చంద్ర నరసింహులు, మహిధర్, వైసీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 8వ వార్డు లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు స్థానిక మునిసిపల్ పరిధి లో శుక్రవారం శ్రీనివాస నగర్ 8వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి రాష్ట్ర నాయకులు సియం సురేష్ నాయుడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లెల లింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు,వి ఎస్, ముక్తియర్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శ, శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి రాజుపాలెం మండలం మాజీ ఎంపీపీఇ వి సుధాకర్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు నల్లబోతుల నాగరాజు10 వార్డ్ ఇంచార్జి బీసీ నాయకులు, సన విజయ్ భాస్కర్ రెడ్డి,జిల్లా కార్యనిర్వక కార్యదర్శి, ,చలమయ్య 9 వార్డ్ ఇంచార్జి, చెన్నయ్య 8 వార్డ్ ఇంచార్జి, షబ్బీర్ 13 వార్డ్ ఇంచార్జి,ఖలీల్ భాషా 23,24, వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ షేక్ ఖాదర్ వల్లి 25 వార్డ్ ఇంచార్జి జిలాన్ భాష జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్, మహబూబ్ బాషా కడప జిల్లా పార్లమెంటు మైనారిటీ సెక్రటరీ బీటెక్ భాష, ఖలీల్ ,బషీర్,రసూల్, దాదా పీర్,మైను,రమణారెడ్డి అరకడవేముల,, మస్తాన్, సారధి నాయుడు, సందీప్ నాయుడు,దస్తగిరి, చెన్నయ్య, నిజాం జన సేన వంశీ, నాయబ్ రసూల్,ఎల్వి రమణారెడ్డి అర్కట వేముల, రామకృష్ణ నాయుడుఅరకట వేముల వేముల, పల్లి సాయి రామ్, జయరాజ్, హిదాయత్.. తెలుగు యువత కార్యదర్శి పల్ల సాయిరాం,టీడీపీ జనసేననాయకులు,కార్యకర్తలునందమూరి అభిమానులు,పాల్గొన్నారు.



# బైకులో సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** బైకులో అక్రమంగా నాటసార తరలిస్తున్న వ్యక్తిని మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సీఐ ఎన్. శేఖర్ శుక్రవారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం నారమాకుల తండా కు చెందిన మూడే హరికృష్ణ నాయక్ (27) తన బైక్లో 20 లీటర్ల నాటు సారా దాచుకుని మదనపల్లిలో విక్రయించడానికి వస్తుండగా మార్గమధ్యంలోని ఈశ్వరమ్మ కాలనీ పెట్రోలు బంకు వద్ద అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అనంతరం అతని వద్ద పట్టుబడిన 20 లీటర్ల నాటు సారా, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు. విచారణ అనంతరం అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ పుట్టినరోజు వేడుకలు

**వీరబల్లి మేజర్ న్యూస్ :** వీరబల్లి మాజీ ఎంపీపీ శ్రీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి స్వగృహం వీరబల్లిలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ వైసిపి నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి కేక్ కట్ చేసి వారి తండ్రిగారైన విజయభాస్కర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు వైసిపి కార్యకర్తలు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

